

పశు బీమా.. పశువుల కొనుగోలుకు క్రెడిట్ కార్డులు.. తది తరాలతో పాడి పోషణను ప్రోత్సహించే దిశగా కూటమి ప్రభు త్వం అడుగులు వేస్తోంది. 2019కు ముందు ఉన్న సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేసి పాడి పోషణకు పూర్వ వైభవం తెచ్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఐదేళ్ల వైసీపీ పాలనలో అత్యంత నిర్లక్ష్యానికి గురైన రంగాల్లో పాడి పోషణ కూడా ఒకటి. సేద్యం చేసే ప్రతి రైతులకు, వారి కుటుంబాలకు చేదోడువాదోడుగా ఉంటుందనే ఉద్దేశంతో పశు పోషణ తరతరాల నుంచి వస్తోంది. అయి తే వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసిన జగన్ ప్రభుత్వం అదే వైఖరి ని పాడి పరిశ్రమపైన కూడా అవ లంభించి పోషకుల నడ్డి విరిచింది. అన్ని విధాలుగా కుదేలైన పాడి రైతు లను ఆదుకుని తిరిగి ఆ రంగానికి జవసత్వాలు కల్పించే దిశగా కూట మి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా పశు బీమా రాయి తీ సొమ్ము అందించి ప్రోత్సాహకం కల్పించనుంది. పశు కిసాన్ క్రెడిట్ కార్డుల జారీకి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వ హించి పాడి రైతులకు ఆర్థికంగా అండగా ఉండాలని ప్రభుత్వం సంకల్పించింది.

పాడికి.. పూర్వ వైభవం





- పోషకుల సంక్షేమంపై దృష్టి
- పశు బీమాతో పాటు క్రెడిట్ కార్డుల జారీ
- 2019కు ముందు సంక్షేమ పథకాల అమలు
- పోషకులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ చర్యలు
- ఐదేళ్ల వైసీపీ పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన రంగం

బాపట్ల, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల వైసీపీ పాలనలో పాడి రైతులు నిర్లక్ష్యా నికి గురయ్యారు. పశు పోషణ.. పోషకుల గురించే జగన్ ప్రభుత్వం ఆలోచన చేయ లేదు. పైగా గత ప్రభుత్వాలు అమలు చేసిన ఎన్నో పథకాలను వైసీపీ పాలకులు కొనసా గించలేదు. 2019కు ముందు ఉన్న వివిధ పథకాలను రద్దుతో పాటు పెండింగ్ బిల్లుల చెల్లింపు విషయంలో కాలయాపన చేసి పాడి రైతులను నాటి పాలకులు వేధించారు. మినీ గోకులాలు మొదలుకుని సబ్సిడీపై అందించే దాణాను సైతం ఎత్తివేసి పాడి రైతులకు నష్టం చేకూర్చింది. పశుబీమా కోసం ఏళ్ల తర బడి కార్యాలయాల చుట్టూ తిరిగిన పోషకులు విసిగి వేసారిపోయారు తప్పితే గత ప్రభుత్వం కరుణించిన దాఖ లాలు లేవు. ఇలా గత వైసీపీ పాలనలో అనేక ఇక్కట్లకు గురైన పాడి రైతులు కాలూ చేయి కూడ దీసుకుని అడు గులేసేలా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. దానిలో భాగంగా పశునష్ట పరి హారం స్థానంలో పాడిరైతులకు పశుబీమా పథకాన్ని అమల్లోకి తెచ్చింది. సేద్యంతో సమానంగా విరాజిల్లే పశుపోషణపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం తో ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న పాడి రైతులకు మేలు జరగనుంది. పాడి పరిశ్రమకు పూర్వ వైభవం తెచ్చేలా ప్రభు త్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. బీమా డబ్బుల కోసం ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే దురవస్థకు చెల్లుచీటి పడ నుంది. పశువులు మరణించిన రోజుల వ్యవ ధిలోనే బీమా పరి హారాన్ని సదరు పాడి రైతు ఖాతాలో జమ చేయ డంతో

పాటు పశువులను కొనుక్కోవడా నికి మరింత అండగా ఉండడానికి కిసాన్ క్రెడిట్ కార్డులను ఇచ్చే కార్యక్రమానికి పశు సంవర్ధక శాఖ శ్రీకారం చుటింది. పశుబీమా కోసం చెల్లించే మొత్తంలో ఎస్సీ, ఎస్టీలకు 80 శాతం, మిగిలిన వారికి 50 శాతం రాయితీ అందిం చేలా మార్గ దర్శకాలు విడుదల చేసింది. పశువులకు రూ.15,000, అదే మేలుజాతి వాటికైతే రూ.30,000లకు ప్రభుత్వం బీమా చేస్తోంది. ఇంతకంటే ఎక్కువ సొమ్ముకు అదనంగా పాడి రైతు తన పశువులకు బీమా చేసుకోవా లని భావిస్తే అదనంగా అయ్యే మొత్తాన్ని పోషకులే భరించాలని మార్గ దర్శకాల్లో పేర్కొన్నారు. పశుబీమా పథకంలో భాగంగా జిల్లా ల వారీగా రాయితీ సొమ్మును కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బాపట్ల జిల్లా కు సంబంధించి రూ.11 లక్షలను కేటాయిం చగా ఇప్పటికే రూ.25,000 రాయితీ కోసం ఖర్చు పెట్టారు. పల్నాడు జిల్లాకు రూ.15 లక్షలు కేటాయించగా ఇందు లో రూ.60,000 బీమా కోసం వెచ్చించారు. గుంటూరు జిల్లాకు రూ.5.50 లక్షలు కేటాయించగా ఇందులో పదివేల వరకు ఖర్చుపెట్టి పాడి రైతులకు భరోసా కల్పించే చర్యలకు శ్రీకారం చుట్టారు. పాడి పశువుల చెవిపోగుకు బీమా ట్యాగ్ పడిపోయినా సమీపంలోని పశుసంవర్ధకశాఖ కార్యాలయం లోని సిబ్బంది ద్వారా దానిని తిరిగి వేయించుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. పశువు మరణించిన వెంటనే సిబ్బందికి సమాచారం ఇవ్వడం ద్వారా పరిహారాన్ని రోజుల వ్యవ ధిలోనే పొందే వీలుంటుంది.

క్రెడిట్ కార్డులు జారీ ఇలా..

పశుపోషణకు పాడి రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం పశు కిసాన్ క్రెడిట్ కార్డులను అందుబాటులోకి తెచ్చింది. వీటికి సంబంధించి బాపట్ల జిల్లా లో 7,700 కార్డులను అందించాలని లక్ష్యం పెట్టుకోగా ఇప్పటికి 8,200 కార్డులు మం జూరు చేశారు. గుంటూరు జిల్లా లక్ష్యం 17,000 కాగా 9,000 వరకు జారీ చేశారు. పల్నాడు జిల్లాలో 18,500 కార్డులకు 13,000 కార్డులను



పాడి రైతులకు అందించారు. ఈ కార్డుల ద్వారా పాడి రైతు ఒక్కొ క్కరికి బ్యాంకులు రూ.1.60 లక్షల వరకు రు ణం మంజూరు చేస్తాయి. నగదు అవసర మైనప్పుడు క్రెడిట్ కార్డు ద్వారా డ్రా చేసి వా డుకోవచ్చు. ఖర్చు చేసిన సొమ్మును 40 రోజుల్లోగా తిరిగి చెల్లిస్తే ఎటువంటి వడ్డీ ఉండదు. అదే 40 రోజులు దాటితే 7 శాతం వడ్డీని బ్యాంకులు వసూలు చేస్తాయి. ఇందులో 3 శాతం వడ్డీ ని ప్రభుత్వమే భరించనుం డగా మిగిలిన 4 శాతాన్ని పాడి రైతు చెల్లించాల్సి ఉంటుంది.

గతంలో మొక్కుబడి తంతుగా..

పశువులు, గొర్రెలు, మేకలు మరణిస్తే నష్టపోయిన పోషకులకు అండగా నిలవడానికంటూ 2019లో వైసీపీ ప్రభుత్వం పశునష్ట పరిహార పథకాన్ని అమల్లోకి తెచ్చింది. తొలి ఏడాదిలో బీమా డబ్బులు సకాలంలోనే అందించిన ప్రభుత్వం అక్కడ నుంచి గద్దె దిగేవరకు దానిని మొక్కుబడి తంతుగానే మార్చింది. డబ్బులు చెల్లించే విషయంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచిం ది. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా వైసీపీ చివరి నాలుగేళ్ల పాలనలో 3,800 పాడి పశువులు మృతి చెందితే కేవలం 500 పశువులకు మాత్రమే పరిహారం అందింది. ఇది గత ప్రభుత్వం వ హించిన నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. పశువులకు సైతం ఓ షెల్టర్ ఉండాలనే సదుద్దేశం తో మినీగోకులాలకు 2019కు ముందు టీడీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వైసీపీ ప్రభు త్వం ఆ పథకాన్ని అటకెక్కించడమే కాకుండా దా దాపు రెండు కోట్ల వరకు బిల్లులను పెండింగ్‌లో ఉం చింది. 50 శాతం రాయితీతో ఇచ్చే దాణా విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం మొండి చెయ్యి చూపింది.

- ఆందోళనకరంగా వింత జ్వరాలు
- ఇంటింటా వైరల్ ఫీవర్ బాధితులు
- పలు ప్రాంతాల్లో పెద్దసంఖ్యలో డెంగీ కేసులు
- వర్షాల అనంతరం వాతావరణంలో విపరీత మార్పులు
- అంతుపట్టని లక్షణాలతో తలలు పట్టుకుంటున్న వైద్యులు



పర్చూరు పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న జ్వర పీడితులు

కాక్‌టెయిల్.. వైరస్

జ్వరం తగ్గాక విపరీతమైన దగ్గు.. కొందరిలో వైరల్ హెపటైటిస్ లక్షణాలు.. మరికొందరిలో డయేరియా లక్షణాలు.. ఇంకొందరిలో శ్వాస సంబంధమైన స్వైన్‌ఫ్లూ లక్షణాలు.. పలువురిలో ప్లేట్‌లెట్లు తగ్గిపోతూ డెంగీ లక్షణాలు.. బాధితుల్లో కీళ్ల నొప్పులతో చికున్ గున్యా లక్షణాలు.. విరేచనాలు, వికారం వంటి అతిసార లక్షణాలు.. ఇలా అంతు బట్టని జ్వరాలతో బాధితులు అల్లాడిపోతుండగా.. అర్థంకాని వైరస్ లక్షణాలతో వైద్యులు తలలుపట్టుకుంటున్నాయి. వాతావరణంలో పలు రకాల వైరస్‌లు కలిసి(వైరస్ కాక్‌టెయిల్) కనిపిస్తున్నట్లు వైద్య వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. రోగుల్లో కనిపిస్తున్న లక్షణాలతో ఇవి ఎటువంటి జ్వరాలో అర్థం కాక వైద్యులు కూడా కలవరపడుతున్నారు. ఇన్‌ఫ్లుయెంజా, వైరల్ ఫీవర్, డెంగీ, చికున్ గన్యా, డయేరియా, స్వైన్‌ఫ్లూ వంటి పలు రకాల రోగ లక్షణాల బాధితులతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు కిటకిటలాడిపోతున్నాయి.

పడకేసిన పారిశుధ్యం.. కనిపించని వైద్య శిబిరాలు..

ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల ధాటికి పల్లెలతో పాటు పట్టణాల్లోనూ పారిశుధ్యం పడకేసింది. చాలా చోట్ల వరద పోటెత్తడంతో గతంతో పోల్చుకుంటే దోమల విజృంభణ మరింతగా పెరిగింది. పారిశుధ్య పనుల్లో పైపైన వ్యర్థాలు తొలగించడానికి పారిశుధ్య సిబ్బంది పరిమితమవుతున్నారు తప్పితే పూర్తి స్థాయి శ్రద్ధ లోపించింది. దీంతో రాత్రిళ్లే కాకుండా పగలు కూడా దోమల దాడి అధికమవుతోంది. దోమల కారణంగానే అధిక సంఖ్యలో జ్వరాలు ప్రబలుతున్నా నివారణ చర్యలపై మున్సిపాలిటీలు, పంచాయతీలు పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇక జ్వరాలతో పల్లెలు, పట్టణాల్లో పలు కాలనీలు పడకేసినా వైద్య శిబిరాల నిర్వహణపై కనీసంగా కూడా వైద్య ఆరోగ్య శాఖ స్పందించడంలేదు. పీహెచ్‌సీలు, అర్బన్ హెల్త్ సెంటర్లు కూడా జ్వర పీడితులతో కిటకిటలాడుతున్నాయి. ఇక ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు అయితే ఇన్, అవుట్ పేషంట్లకు లెక్కేలేదు. రెండు వారాల వ్యవధిలో బాపట్ల జిల్లా వ్యాప్తంగా ఒక్క ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే 13 వరకు డెంగీ కేసులు నమోదయ్యాయి. ప్రైవేటు ఆస్పత్రుల్లో నమోదయ్యే డెంగీ కేసులను కూడా కలుపుకుంటే ఈ సంఖ్య 50కి పైగానే ఉండే అవకాశం ఉంది. గడచిన నెలలో డెంగీ లక్షణాలతో బాపట్ల పరిధిలో ఓ అంగన్వాడీ కార్యకర్త మృతి చెందిన సంగతి తెలిసిందే. డెంగీ, టైఫాయిడ్, మలేరియా లక్షణాలకు సాధారణ జ్వర లక్షణాలతో రోజూ వందల సంఖ్యలో రోగులు ఆస్పత్రుల బాట పడుతున్నారు. బాపట్ల ఏరియా ఆస్పత్రిలో రోజూ దాదాపు 400 వరకు ఓపీలు వస్తుండగా సాధారణ జ్వరాలతో వస్తున్న వారు 80 మంది వరకు ఉంటున్నారు. బాపట్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న 43 పీహెచ్‌సీలలో ఇదే పరిస్థితి నెలకొంది.

గుంటూరు(మెడికల్)/ బాపట్ల, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలు, ముంచెత్తిన వరదలతో అల్లాడి పోయిన ప్రజలను ప్రస్తుతం జ్వరాలు పట్టిపీడిస్తున్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా అంతు బట్టని జ్వరాలు విజృంభిస్తున్నాయి. విష జ్వరాలతో అల్లాడుతున్నారు. వాతావరణంలో వింత వైరస్‌లు ప్రవేశించాయి. వీటి ప్రభావంతో రోగుల్లో పలు రకాల వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నాయి. ప్రబలుతున్న వింత జ్వరాలు దోమల ద్వారా వస్తున్నాయా? కలుషిత నీరు, ఆహారం ద్వారా సంక్రమిస్తున్నాయా? లేక ఒక రోగి నుంచి మరొక రోగికి గాలి తుంపర్ల ద్వారా(డ్రాప్‌లెట్ ఇన్‌ఫెక్షన్స్) వస్తున్నాయా? అనేది అంతు బట్టడం లేదు. మొత్తం మీద జిల్లావాసులను వైరల్ ఫీవర్లు వణికిస్తున్నాయి. ఇంట్లో ఒకరు వైరల్ ఫీవర్ బారిన పడితే.. ఇంటిల్లిపాదీ జ్వరాల బారిన పడుతున్నారు. ఇన్‌ఫ్లుయెంజా, వైరల్ ఫీవర్, డెంగీ, చికున్ గన్యా, డయేరియా, స్వైన్‌ఫ్లూ వంటి పలు రకాల రోగ లక్షణాలు రోగుల్లో కనిపిస్తున్నాయి. ఇవి ఎటువంటి జ్వరాలో అర్థం కాక.. వైద్య వర్గాలు తలలు పట్టుకుంటున్నాయి. అడుగంటిన పారిశుధ్యం, దోమల కారణంగా వైరల్ జ్వరాలు ప్రబలుతున్నా అధికారుల్లో చలనం లేకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీజనల్ జ్వరాలకు తోడు ఇటీవల వాతావరణంలో చోటుచేసుకున్న విపరీత మార్పులతో వైరల్ జ్వరాలు తీవ్రమవుతున్నాయి. గుంటూరు నగరం తో పాటు పట్టణాలు, గ్రామాల్లో ఇంటి కొకరు జ్వరం బారిన పడి ఉన్నారంటే ఆశ్చర్యం కాదు. కొన్ని గ్రామాల్లో అయి తే వందల సంఖ్యలో జ్వర పీడితులు ఉన్నారు. తీవ్రతను బట్టి వైద్య శిబిరాలు నిర్వహించాల్సిన యంత్రాంగం ఆ దిశగా కనీస చర్యలు చేపట్టకపోవడంతో జ్వరాలు వ్యాప్తికి కారణంగా ఉంది. జ్వర పీడితులు చాలా మంది డెంగీ భయంతో ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు.

వైద్యుల్లో అయోమయం..

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల్లో బాధితుల్లో జ్వర లక్షణాలతో వైరల్ హెపటైటిస్-ఏ లక్షణాలు కూడా కనిపిస్తున్నాయి. కొందరిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కనిపిస్తున్నాయి. రోగులకు జరుపుతున్న వైద్య పరీక్షల్లో ప్లేట్‌లెట్లు తగ్గడం కనిపిస్తోంది. ఇవి వైరల్ ఫీవర్ లక్షణాలు. రోగుల్లో ఈ రెండు లక్షణాలు కనిపించడంతో వైద్యులు కూడా కొంత అయోమయానికి గురౌతున్నారు. కలుషిత నీరు, ఆహారంతో వైరల్ హెపైటిస్ విజృంభిస్తోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నీటి వనరులు కలుషితం కావడం వల్ల హెపటైటిస్ ఏ విజృంభణకు కారణంగా చెబుతున్నారు. ఏది వైరల్ జ్వరమో, ఏదీ హెపటైటిస్-ఏ ఇన్‌ఫెక్షనో తెలియక రోగులు ఆందోళన చెందుతున్నారు. సగటున ప్రతి పది మంది జ్వర పీడితుల్లో కనీసం ఇద్దరిలో హెపటైటిస్ నిర్ధారణ అవుతోంది. గతంలో రోగుల్లో ఈ తరహా లక్షణాలు చూడలేదని వైద్యులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

మాస్క్ తప్పనిసరి..

ప్రబలుతున్న వైరల్ ఫీవర్ల నేపథ్యంలో కొవిడ్-19 సమయంలో పాటించిన విధంగా ప్రజలు కొంతకాలం మాస్కులు ధరించడం, సోషల్ డిస్టెన్సింగ్ పాటించడం ఉత్తమం. దీని వల్ల డ్రాప్‌లెట్ ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది.

- డాక్టర్ ఎస్ రఘు, ప్రభుత్వ ఛాతీవ్యాధుల వైద్యశాల సూపరింటెండెంట్, గుంటూరు

విపరీత లక్షణాలు..

మొదట రోగుల్లో మూడు రోజుల పాటు జ్వరం కనిపిస్తోంది. జ్వరంతో పాటు చలి, రోగుల్లో చలిజ్వరం, విపరీతమైన తలనొప్పి, వాంతులు, విరేచనాలు, వికారం వంటి అతిసార లక్షణాలు కనిపిస్తున్నాయి. వారం తర్వాత రోగుల్లో కీళ్ల నొప్పులు, కాళ్లు చేతులు బిగుసుకుపోవడం వంటి చికున్ గున్యా లక్షణాలు కనిపిస్తున్నాయి. కొందరిలో తెల్లరక్త కణాలు, ప్లేట్‌లెట్లు తగ్గిపోతున్నాయి. ఇవి డెంగీ లక్షణాలు. కొందరు రోగుల్లో లివర్ ఎంజైమ్‌లైన బైలిరూబిన్, బైలివర్దిన్‌తో పాటు ఎస్‌జీవోపీ, ఎస్‌జీపీటీ వంటి స్థాయి బాగా పెరిగి ఉండటం కనిపిస్తోంది. ఇవి హెపటైటిస్-ఏ లక్షణాలని వైద్యులు చెబుతున్నారు. మరికొందరిలో శ్వాస సంబంధమైన సమస్యలు, ముక్కు కారడం వంటి ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఇవి స్వైన్‌ఫ్లూ, కొవిడ్ -19 లక్షణాలను పోలి ఉంటున్నాయి. మరి కొంత మంది రోగుల్లో జ్వరం తగ్గిన తర్వాత గంట నుంచి మూడు గంటల పాటు ఆగకుండా దగ్గు వస్తోంది.



గుంటూరులోని నూనె షాపుల్లో ఉన్న డబ్బాలపై ఉన్న లేబుల్స్ పరిశీలిస్తున్న విజిలెన్స్ ఎస్పీ సూర్యశ్రవణ్‌కుమార్

వంట నూనెలపై.. విజిలెన్స్

- దుకాణాల్లో డెకాయిడ్ ఆపరేషన్ తనిఖీలు
- గుంటూరు, నరసరావుపేటలో 9 మందిపై కేసులు

గుంటూరు సిటీ, సెప్టెంబరు 17: రాత్రికి రాత్రి వంట నూనెల ధరలు పెంచేయడంపై ప్రభుత్వం కన్నెర్ర చేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వంట నూనెల దుకాణాలపై మంగళవారం విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. విజిలెన్స్ ఎస్పీ సూర్యశ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు జిల్లాలో ఏకకాలంలో డెకాయిడ్ ఆపరేషన్ తరహాలో తనిఖీలు జరిగాయి. తొలుత సామాన్య పౌరుల మాదిరిగా విజిలెన్స్ సిబ్బంది నూనెలు కొనుగోలు చేసేందుకు దుకాణాలకు వెళ్లి ధరలు తెలుసుకున్నారు. యజమాని చెప్పే ధరకు, నూనె ప్యాకెట్‌పై ముద్రించిన ధరకు ఉన్న వ్యత్యాసాన్ని పరిశీలించి తనిఖీలు చేపట్టారు. లేబుల్స్, తూకం తదితరాలను పరిశీలించారు. కొంతమంది వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరుపుతుండటం గమనించి వారిపై తూనికలు, కొలతలకు సంబంధించిన కేసులు నమోదు చేయించారు. గోడౌన్లలోని స్టాక్‌ను కూడా అధికారులు పరిశీలించారు. వంట నూనెలు బ్లాక్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని వ్యాపారుల ను అధికారులు హెచ్చరించారు. గుం టూరులో ఐదుగురు, నరసరావు పేటలో నలుగురు వ్యాపారుల పై కేసులు నమోదు చేశారు. మంగళవారం ఉదయం ప్రా రంభమైన దాడులు రాత్రి పొద్దుపో యే వరకు కొనసాగినట్లు తెలిసింది. దాడుల్లో విజి లెన్స్ సీఐలు శ్రీహరిరావు, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐలు పాల్గొన్నారు.



దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ సీఐ శ్రీహరిరావు

విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోవాలి

విశ్వకర్మ జయంతిలో కలెక్టర్ పి.అరుణ్‌బాబు

నరసరావుపేట రూరల్, సెప్టెంబరు 17: కేంద్ర ప్రభుత్వం అందచేస్తున్న విశ్వకర్మ యోజనను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విశ్వకర్మ జయంతి జరిగింది. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వర్గలోక సృష్టికర్త, పాండవులకు మయ సభ శిల్పిగా ఉన్నారన్నారు. ఆయన దేవాలయాలు మచిలీపట్నం, చిలకలూరిపేటలో మాత్రమే ఉన్నాయన్నారు. విశ్వకర్మల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 18 వృత్తుల వారు విశ్వకర్మ యోజనను ఎంఎస్ఎంఈ ద్వారా సద్వినియోగం చేసుకోవాలన్నారు. నైపుణ్యాలు అంతరించి పోకుండా భావి తరాల వారికి అందేలా చూడాలన్నారు. విశ్వ బ్రాహ్మణసంఘం జిల్లా అధ్యక్షుడు సుతారం వాసు మాట్లాడుతూ దేవతలకే ఇంజనీరు విశ్వకర్మ అని, పంచవృత్తులు, నిర్మాణ రంగంలో విశ్వకర్మ నిండి ఉన్నారన్నారు. బ్రహ్మంగారి మఠం పీఠాధిపతి, బ్రహ్మంగారి మునిమనుమడు వెంకటాద్రిస్వామి మాట్లాడుతూ విశ్వకర్మ వేయి కళలకు అధినేత అని అన్నారు. విశ్వకర్మ కట్టడాలు నేటికి ప్రాచుర్యంలో ఉన్నాయన్నారు. కార్యక్రమ అనంతరం వెంకటాద్రిస్వామిని కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, డీఆర్వో వినాయకం, పలు సంఘాల నాయకులు స్వామి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



కలెక్టర్ అరుణ్‌బాబును సత్కరిస్తున్న సంఘ సభ్యులు

100 రోజుల కార్యాచరణ

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి నివేదికలను సత్వరం అందచేయాలని కలెక్టర్ అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్దేశిత లక్ష్యాలు, పురోగతిపై శాఖల వారీగా సమీక్షించారు. నియోజకవర్గానికి ఒక రైతుబజారు ఉండేలా స్థలాన్ని సేకరించి ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశించినా పనులను పూర్తి చేయడంపై శాఖాధిపతులు దృష్టి సారించాలన్నారు. భూసార పరీక్షలు లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలన్నారు. కౌలు రైతులుకు సీసీఆర్ కార్డులు సత్వరం అందచేయాలన్నారు. జేసీ సూరజ్ గనోరే, డీఆర్వో వినాయకం, సీపీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.



గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ నిర్మాణం

- అనుమతులు లేకుండానే గ్రీన్‌గ్రేస్ నిర్మాణాలు
- తొలుత 5 ఫ్లోర్లు.. తర్వాత 15 ఫ్లోర్లు.. పెండింగ్‌లోనే ప్లాన్
- గుంటూరు నగర నడిమధ్యన ఇష్టారాజ్యంగా వైసీపీ నేతల నిర్మాణాలు

అక్రమాలు.. బహుళం

(గుంటూరు కార్పొరేషన్)

- పక్కనే రైల్వే ట్రాక్ ఉంది.. రైల్వే శాఖ నుంచి ఎన్‌వోసీ తీసుకోవాలి.
- ఐదంతస్తుల నుంచి 15 ఫ్లోర్లకు పెంచారు.. ఎయిర్ ట్రాఫిక్ అనుమతి అవసరం.
- డబుల్ సెల్లార్లలో మట్టి తవ్వి అమ్ముకున్నారు. దీనికి మైనింగ్ శాఖ నుంచి అనుమతి తీసుకోవాలి.
- నిర్మాణ స్థలం ఇండస్ట్రియల్ ఏరియాలో ఉంది. దానిని రెసిడెన్షియల్ ల్యాండ్‌గా కన్వర్షన్ చేయాలి.
- అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా నిర్మాణాలు చేస్తున్నట్లు ఫైర్ శాఖ నుంచి ఎన్‌వోసీ తీసుకోవాలి.
- ఈసీబీసీ నుంచి అనుమతులు.. కార్మిక శాఖకు సెస్ చెల్లించాలి.. నిర్మాణాలకు ఇన్సూరెన్స్ చేయించాలి.. గుంటూరు నగర పాలక సంస్థకు వివిధ పన్నులు చెల్లించాలి.. కానీ కనీస అనుమతులు లేకుండానే.. నిబంధనలకు విరుద్ధంగా

గుంటూరు నగర నడి మధ్యన అడుగడుగునా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాలు ఏ శాఖ అధికారికీ కానరాలేదు. గత కొన్ని నెలలుగా యథేచ్ఛగా నిర్మాణాలు సాగుతున్నా కేంద్ర, రాష్ట్ర శాఖల అధికారులెవ్వరూ కూడా పట్టించుకోలేదు. సామాన్యుడు రక్షణ కోసం గూడు ఏర్పాటు చేసుకుంటే నానాయాగీ చేసే అధికారులకు ఈ బహుళ అంతస్తుల నిర్మాణాలు కనిపించకపోవడం ఆశ్చర్యకరం. గత ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో అధికారులు పట్టించుకోలేదనుకుంటే ప్రభుత్వం మారి మూడు నెలలు అవుతున్నా వాటి వైపు కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్యంగా ఉంది. వైసీపీ నేతలే భవన నిర్మాణదారులు కావడంతో వారిని అడ్డుకునే వారు ప్రశ్నించే వారే లేకుండా పోయారు. గత ఎన్నికల్లో పొన్నూరు నుంచి వైసీపీ తరపున పోటీ చేసిన అంబటి మురళి, ఆయన కుటుంబ సభ్యులు, మరికొందరు వైసీపీ నాయకులు కలిసి ఈ అక్రమ నిర్మాణం చేస్తున్నారు. గ్రీన్‌గ్రేస్ నిర్మాణదారులు 2015లో తొలుత 5 ఫ్లోర్లకు అనుమతి తీసుకున్నారు. ఆ తర్వాత 2017లో 15 ఫ్లోర్లకు ప్లాన్ అనుమతికి నివేదించారు. అయితే 2017 నుంచి ఇప్పటివరకు ప్లాన్ మంజూరు కాలేదు. ప్లాన్ అనుమతికి చెల్లించాల్సిన ఫీజులు కూడా చెల్లించలేదు. అయినా అప్పటి నుంచి అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగానే సాగుతున్నాయి. అయినా టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను అడ్డుకోలేదు. ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పొన్నూరు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ఇటీవల ఆరోపించినా అధికారుల్లో స్పందన రాలేదు. కనీసం అక్రమ నిర్మాణం అని నోటీస్ కూడా జారీ చేయలేదు.

ప్లాన్ మంజూరు కాలేదు

గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్‌కు ప్లాన్ మంజూరు కాలేదని టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన ఓ అధికారి తెలిపారు. 2015లో 5 ఫ్లోర్ల నిర్మాణానికి అనుమతి తీసుకున్నారని, ఆ తర్వాత 2017లో 15 ఫ్లోర్లకు రివైజ్డ్ ప్లాన్ పెట్టారన్నారు. ఈ రివైజ్డ్ ప్లాను జీఎంసీ నుంచి మంజూరు కాలేదన్నారు.

దిక్సూచి DIKSUCHI

మహిళలను సాంకేతిక విద్యలో ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన 'ప్రగతి స్కాలర్‌షిప్ స్కీమ్' నోటిఫికేషన్ వెలువడింది. 'ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ)' ఏటా దీనిని ఆఫర్ చేస్తోంది. ఈ స్కీమ్ ద్వారా డిప్లొమా, డిగ్రీ కేటగిరీల్లో అర్హులైన అమ్మాయిలకు ఆర్థిక సహకారం అందిస్తారు. ఒక కుటుంబం నుంచి ఇద్దరు అమ్మాయిలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. అకడమిక్ మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు.

ఏఐసీటీఈ ప్రగతి స్కాలర్‌షిప్ స్కీమ్

తెలుగు రాష్ట్రాల్లో స్కాలర్‌షిప్‌లు: డిప్లొమా, డిగ్రీ కేటగిరీల్లో ఒక్కోదానికి 5,000 చొప్పున దేశవ్యాప్తంగా మొత్తం 10,000 స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటికి అదనంగా నిర్దేశిత కేంద్ర పాలిత ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి దరఖాస్తు చేసుకొన్న విద్యార్థినులందరికీ స్కాలర్‌షిప్ సౌకర్యం కల్పిస్తారు.

- డిప్లొమా కేటగిరీలో ఆంధ్రప్రదేశ్‌కు 318, తెలంగాణకు 206 స్కాలర్‌షిప్‌లు కేటాయించారు.
- డిగ్రీ కేటగిరీలో ఆంధ్రప్రదేశ్‌కు 566, తెలంగాణకు 424 స్కాలర్‌షిప్‌లు ప్రత్యేకించారు.

అర్హతలు: డిప్లొమా కేటగిరీకి అప్లయ్ చేసుకోవాలంటే గుర్తింపు పొందిన పాఠశాల నుంచి పదోతరగతి/తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఈ విద్యా సంవత్సరానికి టెక్నికల్ డిప్లొమా లెవెల్ కోర్సులో ప్రవేశం పొంది ఉండాలి. లేటరల్ ఎంట్రీ ద్వారా డిప్లొమా ద్వితీయ సంవత్సరంలో చేరినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

- డిగ్రీ కేటగిరీకి దరఖాస్తు చేసుకోవాలంటే గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఏదేని టెక్నికల్ డిగ్రీ కోర్సులో ప్రవేశం పొంది ఉండాలి. లేటరల్ ఎంట్రీ ద్వారా రెండో సంవత్సరంలో ప్రవేశం పొందిన వారు కూడా అర్హులే.
- పదోతరగతి/ఇంటర్ పూర్తిచేసిన రెండేళ్లలోపు ఏఐసీటీఈ గుర్తింపు పొందిన సంస్థలో డిప్లొమా/డిగ్రీ ప్రవేశం పొంది ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇతర మెరిట్ స్కాలర్‌షిప్స్ పొందుతున్నవారు, పీఎంఎస్ఎస్ఎస్ స్కీం కింద చదువుకుంటున్నవారు, నాన్ టెక్నికల్ కోర్సుల్లో చేరినవారు, డ్యూయెల్ డిగ్రీ/పీజీ కోర్సుల్లో ప్రవేశం పొందినవారు, ఇతరత్రా స్టయిపెండ్/ఆదాయం పొందుతున్నవారు దరఖాస్తుకు అనర్హులు.

స్కాలర్‌షిప్: టెక్నికల్ డిప్లొమా రెగ్యులర్ కోర్సు లో చేరినవారికి మూడేళ్లు, లేటరల్ ఎంట్రీ అభ్యర్థులకు రెండేళ్లు; టెక్నికల్ డిగ్రీ రెగ్యులర్ కోర్సులో చేరినవారికి నాలుగేళ్లు, లేటరల్ ఎంట్రీ అభ్యర్థులకు మూడేళ్లపాటు స్కాలర్‌షిప్ అందిస్తారు. కాలేజ్ ఫీజు, కంప్యూటర్ కొనుగోలు, సాఫ్ట్‌వేర్, స్టేషనరీ, బుక్స్, ఎక్విప్‌మెంట్ తదితరాల నిమిత్తం ఏడాదికి రూ.50,000లు ఇస్తారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్(డీబీటీ) విధానంలో నేరుగా అమ్మాయి బ్యాంక్ ఖాతాకు ఈ మొత్తాన్ని జమ చేస్తారు.

- **దరఖాస్తుకు చివరి తేదీ:** అక్టోబరు 31
- **వెబ్‌సైట్:** scholarships.gov.in

SCHOLARSHIP ALERT



Corteva Agriscience Scholarship Program 2024-25

Description:
An initiative of Corteva Agriscience Seeds Pvt. Ltd., this program aims to provide financial assistance to meritorious students pursuing postgraduate, doctoral or undergraduate courses in the area of agriculture, as well as students in Classes 11 and 12 with STEM subjects.

Eligibility:
Female students in postgraduate (MBA/M.Sc./M.Tech.), doctoral, or undergraduate courses, as well as for those in Classes 11 and 12 with STEM subjects (government/private schools).
The applicant's annual family income must be ?6,00,000 or less.
Students from across India can apply Children of employees of Corteva & Buddy4Study are not eligible.

Prizes & Rewards: For PG students: INR 50,000
For UG students: INR 25,000
For school students: INR 10,000
Last Date to Apply: 30-09-2024
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/CASP4

Alstom India Scholarship 2024-25

Description: Alstom India is offering this scholarship to provide financial support to students across India to help them pursue their higher education and prevent them from dropping out of college.
Eligibility: Students studying in any year of professional graduation in STEM courses can apply. Applicants must have secured at least 60% marks in their previous academic year/semester. The annual family income of the applicants must be less than or equal to INR 6,00,000 from all sources. The scholarship is open to students residing in locations such as Chennai (Tamil Nadu), Coimbatore (Tamil Nadu), Kolkata (West Bengal), Madhepura (Bihar), Sri City (Andhra Pradesh), or Vadodara (Gujarat).
Prizes & Rewards:
Up to INR 75,000 (one-time)
Last Date to Apply: 30-09-2024
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/AISDG7

Infosys Foundation STEM Stars Scholarship Program 2024-25

Description: An initiative by the Infosys Foundation to support female students in India who aspire to pursue undergraduate degrees in STEM courses (Science, Technology, Engineering, Mathematics), Medical Sciences (MBBS), Bachelor of Dental Surgery (BDS), Bachelor of Pharmacy (B.Pharm)!
Eligibility: Applicants must be female students who are citizens of India.
Students must be enrolled in the First year of a 3 year B.Sc Degree (Courses such as Bio-chemistry, Physics, Chemistry, Nursing, Geography, IT, Biology, Computer Science, Forensic Science, etc.)
First or 2nd year of B.Tech, MBBS, B.Pharm, BDS, Integrated Masters, Dual Degree (B.Tech + M.Tech)
Students must be enrolled in institutes listed among the top ranks in the NIRF (National Institutional Ranking Framework) for 2023 or 2024.
Candidates must have obtained admission into the identified colleges and completed their Class 12.
Applicants must have an annual family income of less than or equal to ?8 lakh.
Candidates must not have availed other scholarships for the same expenses.
Prizes & Rewards: The selected candidates will receive a scholarship of up to ?1 lakh per annum, covering tuition, living expenses, and study materials, for the duration of the course against paid receipts.
Last Date to Apply: 30-09-2024
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/ISTS2

buddy4study.com

నవ్య | చిత్రజ్యోతి

వెట్రిమారన్ దర్శకత్వంలో నటించాలని ఉంది



ఎన్టీఆర్

తమిళంలో తన అభిమాన దర్శకుడు, జాతీయ అవార్డు గ్రహీత వెట్రిమారన్ దర్శకత్వం వహించే తమిళ స్ట్రైట్ చిత్రంలో నటించి, దానిని తెలుగులోకి అనువదించాలని ఉందని జూనియర్ ఎన్టీఆర్ చెప్పారు. కొరటాల శివ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' చిత్ర ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం చెన్నైలో విలేకరుల సమావేశం జరిగింది. తమిళంలో స్ట్రైట్ చిత్రం ఎప్పుడు చేస్తారని విలేకరులు ప్రశ్నించగా, అలా సమాధానం చెప్పారు ఎన్టీఆర్. ఈ సమావేశంలో చిత్ర దర్శకుడితో పాటు హీరోయిన్ జాన్వీకపూర్, సంగీత దర్శకుడు అనిరుధ్, కెమెరామెన్ రత్నవేలు, గేయరచయిత రామజోగయ్య శాస్త్రి, తమిళనాడు 'దేవర' చిత్ర పంపిణీదారుడు, నిర్మాత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ మాట్లాడుతూ... చెన్నైతో తనకు చిన్ననాటి నుంచి అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ పునాదులు చెన్నైలో ఉన్నాయని, ఇక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలివెళ్లిందన్నారు. దేవర చిత్రం ఇంత బాగా రావడానికి ప్రధాన కారణం నటీనటులేనని, ముఖ్యంగా, దర్శకుని విజన్‌లో తెరపై ప్రతిబింబించేలా చేసిన సినిమాటోగ్రాఫర్, ఎడిటర్, సంగీత దర్శకులకు ఆ క్రెడిట్ దక్కుతుందన్నారు. ప్రేక్షకులంతా ఒక్కటేనని బాహుబలి చిత్రం నిరూపించిందని, ఇప్పటివరకు భాషాపరంగా వేరుగా ఉన్నా, సినిమాపరంగా తమిళం, తెలుగు, కన్నడం, మలయాళం, హిందీ అంతా ఒక్కటేనని నిరూపితమైందన్నారు.

- చెన్నై, ఆంధ్రజ్యోతి

వర్క్ పేరుతో మైనర్ యువతిపై వేధింపులు

- ఎంక్వయిరీలో దొరికిన ఆధారాలు..
- 90 రోజుల్లోపే నివేదిక
- ప్రెస్‌మీట్‌లో నటి ఝాన్సీ వెల్లడి



నృత్య దర్శకుడు జానీ తనపై చేసిన లైంగిక వేధింపుల గురించి బాధితురాలు చేసిన ఫిర్యాదుపై నార్సింగ్ పోలీసులు ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసి విచారణ చేపట్టారు. అలాగే టాలీవుడ్ లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్ మంగళవారం ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసింది. ఈ ప్యానెల్ ఛైర్‌పర్సన్, నటి ఝాన్సీ , తమ్మారెడ్డి భరద్వాజ దామోదర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఝాన్సీ మాట్లాడుతూ ' ఇద్దరు ప్రముఖ కొరియోగ్రాఫర్స్ మధ్య ఉన్న మేటర్ ఇది. చిత్ర పరిశ్రమ అనేది అన్ ఆర్గనైజ్‌డ్ సెక్టార్. మహిళల రక్షణ కోసం ఇక్కడ సరైన గైడ్‌లైన్స్ లేవు. డిఫరెంట్ వింగ్స్‌లో పరిశ్రమ పని చేస్తుంది కాబట్టి ఏ రకమైన గైడ్ లైన్స్ ఉండాలనేది ప్రభుత్వంతోచర్చించాలి. అయితే తెలుగు చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులు లేవు అని మేం చెప్పడం లేదు.ఇతర భాషల పరిశ్రమలో ఉన్న సమస్యలు, సెక్సువల్ హరాస్‌మెంట్ ఇక్కడ కూడా ఉంది, ఇద్దరు కొరియోగ్రాఫర్ల మధ్య జరిగిన వ్యవహారం ఇది. వాళ్ల పేర్లు బయట పెట్టదలచుకోలేదు ఒక హయ్యర్ పొజిషన్ లో ఉన్న వ్యక్తి మీద ఆరోపణ వచ్చింది. బాధితురాలు మైనర్‌గా ఉన్న దగ్గర నుంచి పని చేస్తోంది. ఆమె మొదట మీడియా ఛానల్స్‌ను ఎప్రోచ్ అయింది. ఇది మీడియాలో వస్తే చాలా పెద్ద ఇష్యూ అవుతుంది కనుక నువ్వు ఛాంబర్‌కు వెళ్లమని మీడియా వారు భరద్వాజ దగ్గరకి, సుప్రియ దగ్గరకు వెళ్లమని సలహా ఇచ్చారు. పరిశ్రమలో నాకు వర్క్ కావాలి అని ఆమె ఛాంబర్ ముందు వచ్చింది. పని ఇస్తామని చెప్పి వేధిస్తున్నారని వచ్చింది. ఫెడరేషన్ ద్వారా ఛాంబర్ ఆమెకి కార్డు ఇప్పించింది. అయితే కార్డు ఇవ్వడం వెనుక సెక్సువల్ హరాస్‌మెంట్ ఉందనే విషయం ఆమెతో మాట్లాడిన తర్వాత మాకు అర్థమైంది. అయితే సెక్సువల్ హరాస్‌మెంట్ అనేది వర్క్ ప్లేస్‌లో కాదని తెలిసింది. ఆమె కంప్లయింట్ రికార్డ్ చేశాం. ఆ కొరియోగ్రాఫర్ స్టేట్‌మెంట్ కూడా రికార్డ్ చేశాం. వర్క్ పేరుతో ఒక మైనర్ మీద వేధింపులు జరిగాయి. దీని మీద ఎంక్వయిరీ జరుగుతోంది. ఆధారాలు కొన్ని దొరికాయి. గైడ్‌లైన్స్ ప్రకారం మాకు 90 రోజుల గడువు ఉంది. దానిలోపే పని పూర్తి చేసి రిపోర్ట్ ఇస్తాం. వర్క్ ప్లేస్‌లో మహిళలకు భద్రత కల్పించాలనీ, ఇది సురక్షిత ప్రదేశమని నిరూపించాలని మా తపన.' అని చెప్పారు. తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ 'ఇలాంటి కేసుల కోసమే 2013లో 'ఆసరా' ఏర్పాటు చేశాం. 2018లో ఈ ప్యానెల్ పెట్టాం. పరిశ్రమలో మహిళలు సేఫ్‌గా ఉంటారని చెప్పడానికే ఈ ప్రెస్‌మీట్ పెట్టాం' అన్నారు.

ఫిర్యాదు చెయ్యండిలా : టీఎఫ్‌సీసీ

లైంగిక వేధింపులు ఎదుర్కొన్న వారు ఫిర్యాదు చేయాలని టీఎఫ్‌సీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. హైదరాబాద్ తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫీసు వద్ద ఉదయం 6గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కంప్లైంట్ బాక్స్ అందుబాటులో ఉంటుందని పేర్కొంది. తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్, డి.రామానాయుడు బిల్డింగ్ కాంప్లెక్స్, ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500096 చిరునామాకు పోస్టుద్వారా అయినా ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. ఫోన్ నంబరు : 98499 72280, మెయిల్ ఐడీ : complaints@telugufilmchamber.in కు కంప్లైంట్స్ ఇవ్వొచ్చని విజ్ఞప్తి చేసింది.

బాధితురాలికి పరిశ్రమ భరోసా



ఈ కేసు తర్వాత ఈ ఫిమేల్ కొరియోగ్రాఫర్ తన పని ప్రశాంతంగా చేసుకోగలగాలి. దీని వల్ల తన జీవితం నాశనం అయిపోతుంది, వచ్చే అవకాశాలు పోతాయి. పరిశ్రమ నుంచి వెళ్లిపోవాల్సి వస్తుంది.. అనే భయం ఆమెకి ఉండకూడదు. ఆ అమ్మాయి టాలెంట్ పరిశ్రమకు తెలుసు. ఈ కేసు ఎటువైపు వెళ్లినా ఆమె టాలెంట్‌కు వచ్చే ఇబ్బంది ఏమీ లేదు. ఆమెకు చిత్ర పరిశ్రమ సపోర్ట్‌గా నిలబడింది. కొంతమంది నిర్మాతలు ఆమెకు అవకాశాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ఆమె టాలెంట్ తెలిసిన పెద్ద సంస్థ, దర్శకుడు అవకాశం ఇస్తున్నారు. ఒక పెద్ద హీరో తన మేనేజర్ ద్వారా కబురు చేసి ఆమెకు మద్దతు పలికారు. టాలెంట్‌కు పరిశ్రమ నుంచి ఎప్పుడూ సపోర్ట్ ఉంటుంది

-ఝాన్సీ

ఆ ఇల్లు అమ్మక తప్పలేదు

- కంగన



'ఇల్లు కట్టి చూడు.. పెళ్లి చేసి చూడు' అనేది ఒకప్పటి సామెత. దానికి పొడిగింపుగా 'సినిమా తీసి చూడు' అని చేర్చుకోవాల్సి వస్తోంది ఇప్పుడు. ఇందుకు తాజా ఉదాహరణ బాలీవుడ్ నటి. దర్శకురాలు కంగనా రనౌత్. ఆమెకు ముంబైలో బాంద్రా ప్రాంతంలోని పాలీ హిల్ లో ఓ ఖరీదైన బంగ్లా ఉంది. 2017లో రూ. 20 కోట్లకు దీన్ని కొన్నారు కంగనా. నిబంధనలకు విరుద్ధంగా ఉందని 2020లో ఈ బంగ్లాలోని కొంత భాగాన్ని బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ కూల్చివేయడంతో అప్పట్లో కంగనా అధికార పార్టీని తీవ్రంగా విమర్శించారు. ఇప్పుడు అదే బంగ్లాను అమ్మేశారు కంగనా. కారణం.. ఆమె దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'ఎమర్జెన్సీ' సినిమా. జీ స్టూడియోస్‌తో కలసి ఆమె నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 6న విడుదల కావాలి. కానీ సెన్సార్ సర్టిఫికెట్ రాని కారణంగా విడుదల వాయిదా పడింది. ఇప్పటికే ఆ సినిమా మీద చాలా డబ్బు పెట్టిన కంగనా మిగిలిన ఖర్చుల కోసం బంగ్లాను కూడా అమ్మేశారు. 'నా దృష్టిలో ఆస్తులు అనేవి అవసరం వచ్చినప్పుడు ఆదుకొనేవే. అందుకే బంగ్లా అమ్మేశాను' అని చెప్పారు కంగనా. రూ. 32 కోట్లకు అమ్మకం జరిగిందని సమాచారం.

ఇప్పటికైనా త్రివిక్రమ్‌ను ప్రశ్నించండి

- పూనమ్‌కౌర్



కొరియోగ్రాఫర్ షైక్ జానీ భాష (జానీ మాస్టర్)పై అత్యాచార కేసు టాలీవుడ్‌లో చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నటి పూనమ్ కౌర్ సోషల్‌మీడియాలో పెట్టిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. "నేను గతంలో దర్శకుడు త్రివిక్రమ్‌పై మూవీ ఆర్టిస్ట్ అసోషియేషన్ (మా)కు ఫిర్యాదు చేశాను. నా ఫిర్యాదుపై 'మా' చర్యలు తీసుకోలేదు. 'మా' గనక నా ఫిర్యాదును పరిశీలించి ఉంటే.. నాకూ... మరికొంత మందికి ఇబ్బందులు తప్పేవి. రాజకీయంగా కూడా నేను ఇబ్బందులు ఎదుర్కొన్నాను. ఇప్పటికైనా ఇండస్ట్రీ పెద్దలు త్రివిక్రమ్ శ్రీనివాస్‌ను ప్రశ్నించాలని కోరుకుంటున్నాను" అని ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

'మా'లో ఎప్పుడు ఫిర్యాదు చేసిందో తెలీదు

పూనమ్ కౌర్ వ్యాఖ్యలపై దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ స్పందించారు. "పూనమ్ కౌర్ 'మా'లో ఫిర్యాదు ఎందుకు చేశారో.. ఎప్పుడు చేశారో మాకు తెలియదు. అప్పటికి కమిటీ ఏర్పాటై ఉంటే .. ఫిర్యాదు బాక్స్‌లో ఆమె తన కంప్లైంట్‌ను వేసి ఉంటే సరిపోయేది. ఫిర్యాదు లేకుండా ముందుకెళ్లలేం. 'మా' వాళ్లు ఆ ఫిర్యాదును మాకు పంపించి ఉన్నా.. చర్యలు తీసుకునేవాళ్లం. ఇప్పటికైనా ఫిర్యాదు అందిస్తే ముందుకు వెళ్తాం" అని పేర్కొన్నారు.

ఆ గొప్పతనం చాటేలా..



నోయల్, రిషిత నెల్లూరు హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'బహిర్భూమి'. రామ్‌ప్రసాద్ కొండూరు దర్శకత్వంలో మచ్చ వేణుమాధవ్ నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత మచ్చ వేణుమాధవ్ మాట్లాడుతూ "సినిమా చాలా కొత్తగా ఉంటుంది. ఎంతో ధైర్యంతో చేసిన చిత్రమిది. ఈ సినిమా విజయంపై పూర్తి నమ్మకం ఉంది" అని చెప్పారు. "ఈ సినిమాలో నోయెల్, ఫణి మధ్య వచ్చే కామెడీ సీన్స్ సినిమాకే హైలైట్ అవుతాయి. ఈ సినిమాకు ఈ టైటిల్ ఎందుకు పెట్టామో.. సినిమా చూస్తే తెలుస్తుంది. మన కల్చర్‌లోని గొప్పతనాన్ని చాటే చిత్రమిది" అని దర్శకుడు రామ్‌ప్రసాద్ కొండూరు అన్నారు. "చాలా మంచి చిత్రం చేశాం. ప్రేక్షకులకు కావాల్సిన అన్ని అంశాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి" అని హీరో నోయెల్ తెలిపారు. ఈ సినిమాకు సినిమాటోగ్రఫీ: ప్రవీణ్ కోమరి, సంగీతం: అజయ్ పట్నాయక్.

గ్యాంగ్ గ్యాంగ్ గ్యాంగ్‌స్టర్స్

కథానాయకులు ఒకప్పుడు రాముడు మంచి బాలుడు తరహా పాత్రలు మాత్రమే చేయడానికి ఆసక్తి చూపేవారు. ఆ తర్వాత గ్రే షేడ్స్ ఉన్న పాత్రలకు సైతం సై అని బాక్సాఫీస్‌కు కళ తెచ్చారు. 1970 దశకంలో మొదలైన ఈ హడావుడి. ఇప్పటికీ ఎవర్‌గ్రీన్ ఫార్ములాగా వెండితెరను ఏలుతోంది. డాన్.. గ్యాంగ్‌స్టర్.. బూట్ లెగ్గర్ ఇలా ఎన్ని పేర్లతో ఈ పాత్రలు తెరపైకి వచ్చినా.. కథానాయకులు మాత్రం ఈ రోల్‌లో ఒక్కసారి అయినా కనిపించాలని కోరుకుంటుంటారు. కొందరు కథానాయకులు అయితే ఇదే తరహా పాత్రలకు బ్రాండ్‌గా మారిన సందర్భాలూ అనేకం. అలా త్వరలో వెండితెరపై తళుక్కుమననున్న గ్యాంగ్‌స్టర్ పాత్రధారులెవరో ఓ లుక్కేద్దాం.



సుజీత్ దర్శకత్వంలో పవన్‌కల్యాణ్ నటిస్తున్న చిత్రం 'దే కాల్ హిమ్ ఓజీ'. ఇందులో పవన్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. జపాన్..కోల్‌కతా నేపథ్యంలో సాగే ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామాపై అంచనాలు ఇప్పటికే పీక్స్‌లో ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమా గ్లింప్స్ విడుదలై సినిమా ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రేక్షకులకు హింటిచ్చింది. ఇది వరకే 'బాలు', 'పంజా' చిత్రాలలో పవన్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను మొదట ఈ నెల 27న విడుదల చేయాలనుకున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా పవన్ ఎన్నికవ్వడం.. ఆయన రాజకీయాలకే ఎక్కువ సమయం కేటాయిస్తుండడంతో ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందనేది దానిపై మేకర్స్ నుంచి అప్‌డేట్ లేదు.

అచ్చొచ్చిన పాత్రలో...

తమిళ నటుడు అజిత్ ఇప్పటివరకూ ఎన్నో పాత్రల్లో కనిపించారు. అయితే, గ్యాంగ్‌స్టర్ పాత్రలతో ఆయన తనకంటూ విశేష గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన ఇప్పటికే 'బిల్లా', 'బిల్లా 2', 'గ్యాంబ్లర్' వంటి పలు చిత్రాల్లో గ్యాంగ్‌స్టర్‌గా కనిపించి మెప్పించారు. ఇప్పుడు అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో ఆయన నటిస్తున్న చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఇందులోనూ ఆయన గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్స్ సినిమాలో అజిత్ పాత్రలో ఎన్నో వేరియేషన్స్ ఉంటాయనే హైప్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా వచ్చే ఏడాది విడుదల కానుంది.




ఖురేషీ అబ్రహంగా

మలయాళ నటుడు మోహన్‌లాల్ నటించిన దాదాపు అరడజనుకుపైగా సినిమాల్లో ఆయన గ్యాంగ్‌స్టర్‌గా కనిపించారు. 2019లో పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో మోహన్‌లాల్ నటించిన చిత్రం 'లూసిఫర్'. ఆయన ఇందులో సినిమా మొదటి నుంచి చివరి వరకు స్టీఫెన్ గట్టుపల్లి అనే రాజకీయనాయకుడి పాత్రలో కనిపిస్తారు. సినిమా ఎండ్ క్రెడిట్స్‌లో ఆయన గ్యాంగ్‌స్టర్ ఖురేషీ అబ్రహంగా కనిపించి ప్రేక్షకులను థ్రిల్ చేస్తారు. ఇప్పుడు ఖురేషీ పాత్రపై 'లూసిఫర్'కు సీక్వెల్‌గా 'ఎల్ 2 ఎంపురాన్' అనే చిత్రం వస్తోంది. ఎంపురాన్ అంటే రాజుకు ఎక్కువ.. దేవుడికి తక్కువ అనే అర్థం వచ్చేలా తెరకెక్కుతోన్న ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి.



డెడ్లీ డాన్‌గా...


తమిళ సినిమాల్లో డాన్ పాత్రను పోషించాలంటే టక్కున గుర్తొచ్చే నటుల్లో సూపర్‌స్టార్ రజనీ ఒకరు. ఆయన ఇది వరకే 'రంగా', 'బిల్లా', 'బాషా' 'కాలా' 'కబాలి' వంటి చిత్రాల్లో గ్యాంగ్‌స్టర్‌గా అదరగొట్టారు. ఆయన నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'కూలీ'. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాలో రజనీకాంత్ డెడ్లీ డాన్‌గా కనిపించనున్నారు. గోల్డ్ స్మగ్లింగ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కే ఈ చిత్రంలో నాగార్జున 'సైమన్' అనే విలన్ పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



రోలెక్స్‌గా..

తమిళ నటుడు సూర్య ప్రతీ చిత్రంతో తన వైవిధ్యమైన నటనతో అలరిస్తుంటారు. తను ఎంచుకునే పాత్రల్లో ఎన్నో షేడ్స్ చూపించే ఆయన.. ఇది వరకే 'ఆరు', 'నంద', 'సికందర్' సినిమాల్లో గ్యాంగ్‌స్టర్‌గా కనిపించి రాణించారు. ఇప్పుడు ఆయన లోకేశ్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా.. 'విక్రమ్' సినిమా క్లైమాక్స్‌లో 'రోలెక్స్'గా కనిపించిన సంగతి తెలిసిందే. ఆయన తెరపై కనిపించింది ఐదు నిమిషాలే అయినా.. ఆ కొద్దిసేపటికే థియేటర్లు 'రోలెక్స్'.. 'రోలెక్స్' అంటూ దద్దరిల్లాయి. 'రోలెక్స్' క్యారెక్టర్‌తో రెండు సినిమాలను ప్లాన్ చేస్తున్నారు లోకేశ్. ఈ సినిమాల్లోనే కాకుండా ఆయన.. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో నటిస్తున్న చిత్రంలోనూ గ్యాంగ్‌స్టర్‌గా మెరవనున్నారు. ఈ సినిమా వర్కింగ్ టైటిల్ 'సూర్య 44'. అలాగే, సుధా కొంగర దర్శకత్వంలో నటిస్తున్న చిత్రంలోనూ సూర్య గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారని టాక్.

పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్ డ్రామా



తమిళ నటుడు కార్తీ కూడా ఓ గ్యాంగ్‌స్టర్ చిత్రంలో నటిస్తున్నారు. 'కార్తీ 29' వర్కింగ్ టైటిల్‌గా తమిళ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో ఆయన గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నారు. కార్తీ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న ఈ పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్ డ్రామా వచ్చే ఏడాది ప్రేక్షకులను పలకరించనుంది.

గుంటూరు ఛానల్‌ను పరిశీలించిన ప్రత్యేకాధికారి

● ఆధునికీకరణ, విస్తరణ పనులకు కేంద్ర మంత్రి పెమ్మసాని చొరవ


బుడంపాడు వద్ద గుంటూరు ఛానల్ మ్యాప్ పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి కృష్ణమ నాయుడు

గుంటూరు (కార్పొరేషన్), సెప్టెంబరు 17 : గుంటూరు ఛానల్ పరిధిలో ముంపునకు గురైన పంట పొలాలను ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక అధికారి కృష్ణమనాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. వరదల కారణంగా ఓవర్ ఫ్లో ద్వారా డ్రెయిన్లు గుంటూరు ఛానల్లో కలిశాయని అధికారులు ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. అలాగే అనంతవరప్పాడు, గారపాడు, బుడంపాడు తదితర ప్రాంతాల్లో పర్యటించిన క్రమంలో నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కెనాల్స్‌కు గండ్లు, డ్రెయిన్లకు గండి పడి వరద నీరు పంట పొలాల్లో చేరాయని, తద్వారా పంట నాశనం అవడమేగాక తాము పూర్తిగా నష్టపోయామని రైతులు ఈ సందర్భంగా ఆయనకు తెలియజేశారు.

ఆధునికీకరణతో ముంపు ప్రమాదం నివారణ

గుంటూరు ఛానల్‌ను ఆధునికీకరణలో భాగంగా విస్తరణ చేపడితే మరోసారి ఈ స్థాయి వరదలు వచ్చినా వరద ముంపు ప్రమాదం జరక్కుండా చేయాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, విస్తరణ పనులను ఎక్కడ నుంచి ఎక్కడ వరకు, ఏయే ప్రాంతాల్లో ఎలా ప్రారంభించాలి అన్న అంశాలపై అధికారులతో మాట్లాడారు. సాధ్యాసాధ్యాలను తెలుసుకున్నారు. అలాగే నల్లమడ డ్రైన్ ఆధునికీకరణ, విస్తరణ పనుల పైనా సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడటంతోపాటు ఆధునికీకరణలో భాగంగా భూసేకరణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరల్డ్ బ్యాంక్, నాబార్డ్ తదితర సంస్థల ద్వారా నిధుల సేకరణకు గల అవకాశ మార్గాలను అన్వేషించి త్వరలోనే గుంటూరు ఛానల్, నల్లమడ డ్రైన్, గుంటూరు నల్లా డ్రైన్ ఆధునికీకరణ, విస్తరణ పనులను చేపట్టే ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా కృష్ణమ నాయుడు తెలియజేశారు.

పెమ్మసాని చొరవ

గుంటూరు జిల్లాలో వర్షాలకు, వరదలకు పొంగుతున్న డ్రెయిన్లు, ముంపునకు గురవుతున్న పంట పొలాల మీద కేంద్ర మంత్రి పెమ్మసాని దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని కాలువలు, డ్రెయిన్లు, వాగుల పరిస్థితి, వాటి అభివృద్ధి అధ్యయనానికి ప్రత్యేక అధికారి కృష్ణమ నాయుడును పంపారు. ఆయన నివేదిక ఆధారంగా వీటి అభివృద్ధిపై ముందుకు సాగనున్నారు.

వరదల్లో సర్వం కోల్పోయాం ఆదుకోండి

● అక్రమ కేసులతో వైసీపీ నేతలు వేధిస్తున్నారు
● 31వ రోజు ప్రజాదర్బార్‌లో లోకేశ్‌కు విన్నపాల వెల్లువ


వినతిపత్రాలు స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేశ్

తాడేపల్లి, సెప్టెంబరు 17: గుంటూరు జిల్లా ఉండవల్లిలోని తన నివాసంలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌కు అటు రాష్ట్ర వ్యాప్తంగా ఇటు స్థానికంగా భారీగా ప్రజలు వచ్చి వినతిపత్రాలు అందజేసి తమ బాధలను అర్జీల రూపంలో అందజేస్తున్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన లోకేశ్ వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరించి సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని, అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

నియోజకవర్గ సమస్యలివే..

మంగళగిరి నియోజకవర్గం నుంచి పలు సమస్యలు ప్రజలు మంగళవారం విన్నవించారు. ఇటీవల సంభవించిన వరదలకు తమ ఇళ్లు పూర్తిగా నీట మునిగాయని, ఇంటిలోని వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు ధ్వంసమయ్యాయని ఉండవల్లికి చెందిన సీహెచ్ శ్రీనివాస్, ఏ.సుబ్రహ్మణ్యం, ఎన్.వెంకటరావు, సైదులు, లోకేశ్‌ను కలిసి విన్నవించారు. నష్టపరిహారం అందించడంతోపాటు ఎలక్ట్రానిక్ వస్తువుల మరమ్మతుల కోసం విజయవాడలో మాదిరిగా గుంటూరు జిల్లాలలోనూ ఉచిత సర్వీసు సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఆభరణాల తయారీ కోసం తామిచ్చిన 630 గ్రాముల బంగారాన్ని మంగళగిరిలో పని చేసే పశ్చిమ బెంగాల్ కు చెందిన గోబెడ్ అనే వ్యక్తి అపహరించాడని, బంగారంతో బెంగాల్ పారిపోయిన అతన్ని అరెస్టు చేయించి తమ బంగారం ఇప్పించాలని మంగళగిరికి చెందిన బి.రవికుమార్, పి.కిరణ్, నాగసాయి, తదితరులు విన్నవించారు. దివ్యాంగురాలైన తాను అనారోగ్యంతో బాధ పడుతున్నానని, ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని తాడేపల్లికి చెందిన వనమా అమ్ములు లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. తమ వద్ద అప్పుగా తీసుకున్న రూ.17లక్షలు చెల్లించకుండా వైసీపీ నేత దేవినేని అవినాష్ అండతో బెదిరిస్తున్నారని ఉండవల్లికి చెందిన కె.రమేష్ ఫిర్యాదు చేశారు. విజయవాడకు చెందిన సుబ్బారెడ్డి తన వద్ద రూ.17లక్షలు అప్పుగా తీసుకున్నారని అవినాష్ అనుచరులు తమ వద్ద ఉన్న ప్రామిసరీ నోట్లను, చెక్కులను బలవంతంగా లాక్కున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు.


దివ్యాంగురాలి సమస్యను ఆలకిస్తున్న మంత్రి నారా లోకేశ్

రాష్ట్రస్థాయి విజ్ఞప్తులివే..

డిగ్రీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం దేచర్లకు చెందిన వెలగాల వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పని చేస్తున్నవారిని రెగ్యులరైజ్ చేయడంతోపాటు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగేళ్లుగా వైకాపా నాయకులు, పలువురు కౌన్సిలర్లు అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాపట్ల జిల్లా చీరాలకు చెందిన వల్లెపు బాల అంకమ్మరావు లోకేశ్‌కు ఫిర్యాదు చేశారు. తనపై హత్యాయత్నం కూడా జరిగిందని ఇంటిలో చోరీ జరిగిందని ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, న్యాయం చేయాలని కోరారు. విజయవాడలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తమ ఇల్లు నీట మునిగిందని, ఇంటిలోని సామగ్రి మొత్తం వరదల్లో కొట్టుకు పోయాయని, తగిన పరిహారం అందించి ఆదుకోవాలని కన్నీటి పర్యంతమయ్యారు. పరిశీలించి తగిన పరిహారం అందిస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. నెల్లూరు జిల్లా రామాపురంకు చెందిన రాయవరపు మాలకొండయ్య ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తాను అప్పు చేసి బైపాస్ సర్జరీ చేయించుకున్నానని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నేడూ కొనసాగనున్న ప్రజాదర్బార్

ఉండవల్లిలో జరుగుతున్న ప్రజాదర్బార్ బుధవారం కూడా కొనసాగుతుందని నారా లోకేశ్ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఉదయం 6 నుంచి 7 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు చెప్పారు.

సీఎం సహాయ నిధికి విరాళాలు


చంద్రబాబుకు చెక్కు అందజేస్తున్న సంగం చైర్మన్ నరేంద్ర కుమార్

సంగం ఆధ్వర్యంలో రూ.50 లక్షలు

పొన్నూరుటౌన్ (చేబ్రోలు), సెప్టెంబరు17: వరద బాధితుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షల విరాళం అందజేసినట్లు సంగం డెయిరీ ప్రతినిధులు మంగళవారం తెలిపారు. ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబుకు ఈ చెక్కును సంగం చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, పాలకవర్గ సభ్యులు అందజేశారు. కరోనా సమయంలోనూ రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు రూ. 50 లక్షలు సంగం డెయిరీ విరాళంగా అందజేసింది. అలాగే చెన్నైలో వరదలు వచ్చిన సమయంలో సంగం డెయిరీ పాలు, పెరుగు వంటి నిత్యావసర వస్తువులను ప్రజలకు ఉచితంగా సరఫరా చేశారు. వరదల నేపథ్యంలో 70 టన్నుల పశుదాణాను పాడి రైతులకు జిల్లాలో ఉచితంగా పంపిణీ చేశారు.

వావిలాల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో..


సీఎం చంద్రబాబుకు చెక్కును అందిస్తున్న వావిలాల కుటుంబ సభ్యులు

సత్తెనపల్లి, సెప్టెంబరు 17: వావిలాల కుటుంబ సభ్యులు మంగళవారం మంగళగిరిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలసి వరద బాధితుల సహాయార్థం లక్ష రూపాయల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు వావిలాల సంస్థకు అండగా ఉంటామని, వావిలాల ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించినట్టు వావిలాల వారసుడు మన్నవ చోడేకర్ తెలిపారు. వరద బాధితులు ఐదు వందల మందికి దుస్తులు కూడా అందించామన్నారు. వావిలాల జయంతి సందర్భంగా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారని ఆయన చెప్పారు. రూరల్ డెవలప్‌మెంట్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో వావిలాల సంస్థను భాగస్వామ్యం చేస్తామని చంద్రబాబు నాయుడు చెప్పారన్నారు. చంద్రబాబు నాయుడును కలసిన వారిలో వావిలాల సంస్థ చైర్మన్ వావిలాల లీలా మహేశ్వరి, సంస్థ అధ్యక్షుడు వావిలాల సత్యం, కార్యదర్శి వావిలాల రమాదేవి ఉన్నారు.

వెంకయ్య స్ఫూర్తిని కొనసాగించాలి


నూతన అదనపు లైబ్రరీని ప్రారంభిస్తున్న రచయిత, సామాజిక కార్యకర్త, హైదరాబాద్ బుక్ ట్రస్ట్ చైర్మన్ గీతారామస్వామి

పెదనందిపాడు, సెప్టెంబరు 17: కమ్యూనిస్టు యోధుడు కొల్లా వెంకయ్య స్ఫూర్తిని, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రచయిత, సామాజిక కార్యకర్త, హైదరాబాద్ బుక్ ట్రస్ట్ చైర్మన్ గీతారామస్వామి అన్నారు. కొల్లా వెంకయ్య 26వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక కొల్లా వెంకయ్య గ్రంథాలయం వద్ద నూతన అదనపు లైబ్రరీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మట్లాడుతూ వెంకయ్య జీవిత విషయాలను బయోపిక్ తీసి ప్రజలకు, నేటి యువతకు వివరించాలన్నారు. యువకులు పోరాటాలకు వెనుకడుగు వేస్తున్నారని, వెంకయ్య ఆనాడు అతి పిన్న వయస్సులోనే ప్రజా సమస్యలపై ఉద్యమాలకు ఆకర్షితుడై పోరాటాల్లో పాల్గొన్నారని, యువత ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య మాట్లాడుతూ అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే కమ్యూనిజమని, ఆ సిద్ధాంతం కోసం వెంకయ్య తుదిశ్వాస వరకు పోరాడారన్నారు. ఉద్యమాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కరించారన్నారు. ఈ ప్రాంతం ఎక్కువ శాతం నాయకత్వ లక్షణాలు కలిగిన వారు ఎంతోమంది పర్వతనేని వీరయ్యచౌదరి, కొల్లా వెంకయ్య లాంటి మహానుభావులు ఉండడం శుభపరిణామం అన్నారు. తొలుత పాతబస్టాండ్ సెంటర్లో సీపీఎం జెండాను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొల్లిపర వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. కొల్లా వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి, జోహార్లు అర్పించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, విశ్రాంత ఏఎస్పీ కాళహస్తి సత్యనారాయణ, నిర్వాహకులు కొల్లా రాహుల్ సాంకృత్యాయన్, డాక్టర్ కొల్లా రాజమోహనరావు, డాక్టర్ అమర్, హైమావతి, అనిత, మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ, ముద్దన నగరాజకుమారి, మానం విజేత, పలు సంఘాల నాయకులు రావి శివరామకృష్ణయ్య, కుర్రా హరిబాబు, యార్లగడ్డ అంకమ్మచౌదరి, లావు అంకమ్మచౌదరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసుల్లో పారదర్శకంగా విచారణ

● టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఇప్పటి వరకు 29 మంది అరెస్టు
● చంద్రబాబు నివాసంపై దాడి కేసులో 9 మంది..
● గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడి


వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

గుంటూరు, సెప్టెంబరు 17: మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసుతోపాటు సీఎం చంద్రబాబు నివాసంపై జరిగిన దాడి కేసులోనూ పారదర్శకంగా విచారణ జరుగుతున్నట్లు గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం గుంటూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసుకు సంబంధించిన విచారణ నివేదికలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు నివేదిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై జరిగిన దాడి కేసులో ఇప్పటి వరకు 110 మందిని నిందితులుగా గుర్తించామన్నారు. అందులో 68 మంది జిల్లా కోర్టును ఆశ్రయించారని, నలుగురు హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. ఆ కేసులో ఇప్పటి వరకు 29 మందిని అరెస్ట్ చేశామన్నారు. హైకోర్టు, జిల్లా కోర్టులో ఆయా అరెస్టులకు సంబంధించి నిందితులు దాఖలు చేసుకున్న పిటిషన్‌లపై విచారణ జరుగుతుందని తెలిపారు. గుంటూరు కోర్టులో 64 మందికి అరెస్టు చేయవద్దని, ఈనెల 26వ తేదీ వరకు కోర్టు ఆదేశాలున్నాయన్నారు. 26వ తేదీ తరువాత కోర్టు ఆదేశాలను బట్టి నడుచుకుంటామన్నారు. కోర్టు నుంచి ప్రొటెక్షన్ తెచ్చుకున్న నలుగురిని మళ్లీ విచారణ కోసం పిలుస్తామన్నారు. అయితే నిందితుల్లో 9 మందిని అరెస్టు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా తాడేపల్లి పరిధిలోని సీఎం చంద్రబాబు నివాసంపై జరిగిన దాడి కేసులో ఇప్పటివరకు 9 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. 13 మందిని అరెస్టు చేయాల్సి ఉందన్నారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో న్యాయ సలహా ప్రకారమే అదనంగా సెక్షన్లు చేర్చినట్లు తెలిపారు. ప్రధానంగా జిల్లాలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం, చంద్రబాబు నివాసంతో పాటు ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు కేసుల్లో విచారణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.

రఘురాం రాజు కేసులో..

రఘురాం రాజు కేసులో అప్పటి సీఐడీ అదనపు ఎస్పీ కె.విజయపాల్ ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారన్నారు. దానికి తాము కోర్టులో కౌంటర్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ మూడు కేసుల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారణ జరుగుతున్నట్లు తెలిపారు. ఎటువంటి అపోహలకు తావు లేకుండా పక్కా ఆధారాలు సేకరించి ఆ ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ పోలీస్ కస్టడీ ముగిసిందని తెలిపారు. అయితే ఆ కేసు కోర్టు విచారణలో ఉన్నందున పోలీసుల విచారణలో నిందితుడు సురేష్ ఏం చెప్పాడు అనేది బయటకు చెప్పలేమన్నారు. అయితే ఆయన చెప్పిన ప్రతి విషయాన్ని రాతపూర్వకంగా కోర్టుకు సమర్పించనున్నట్లు తెలిపారు.

భారీగా గోవా మద్యం పట్టివేత

● 1236 ఫుల్ బాటిళ్లు, 72 కేసుల బీర్లు స్వాధీనం


సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ సీఐ నఫీజ్‌బాషా

మాచర్ల రూరల్, సెప్టెంబరు 17: గోవా నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యంను విజయపురిసౌత్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మండలంలోని విజయపురిసౌత్ పోలీస్‌స్టేషన్లో మంగళవారం మాచర్ల రూరల్ సీఐ నఫీజ్‌బాషా విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. నాగార్జున సాగర్ అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద మంగళవారం ఉదయం 5 గంటల సమయంలో పోలీసు సిబ్బంది సాధారణ తనిఖీల్లో భాగంగా వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న దోస్త్ వాహనాన్ని నిలిపి తనిఖీ చేశారు. వాహనంలో గోవా రాష్ట్రానికి చెందిన 1236 ఫుల్ బాటిళ్లు, 72 బీరు కేసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. వాహన డ్రైవర్‌తోపాటు వాహనంలో ఉన్న మరో వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా మద్యంను గోవా రాష్ట్రం నుంచి గుంటూరుకు తరలిస్తున్నట్లు తెలిసిందని సీఐ నఫీజ్‌బాషా తెలిపారు. ఎవరైనా బియ్యం, లిక్కర్, మైనింగ్‌కు సంబంధించి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విజయపురి సౌత్ ఎస్ఐ మహ్మద్ షఫి, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థిని బలవన్మరణం

నరసరావుపేట లీగల్, సెప్టెంబరు 17: పట్టణంలోని ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రొంపిచర్ల మండలం వడ్లమూడివారిపాలెం గ్రామానికి చెందిన 14 ఏళ్ల జయలక్ష్మి అనే విద్యార్థిని మంగళవారం మధ్యాహ్నం పాఠశాల వసతి గృహంలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. మృతురాలు మంగళవారం ఉదయం పాఠశాలకు వెళ్లిందనీ, మధ్యాహ్నం 12 గంటల సమయంలో భోజనానికి అని హాస్టల్‌కు వచ్చిందని ఆమె మిత్రులు తెలిపారు మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో జయలక్ష్మి ఫ్యాన్‌కు చున్నీతో వేలాడటాన్ని ఆమె మిత్రురాలు రమ్య గమనించి హాస్టల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారు పోలీసులకు సమాచారం అందజేశారు. రెండో పట్టణ సీఐ హైమారావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతురాలు తండ్రి యలమందయ్య మాట్లాడుతూ తన కూతురు మూడు రోజులు సెలవులకు ఇంటికి వచ్చిందనీ, 16వ తేదీ సాయంత్రం పాఠశాలలో వదిలి పెట్టానన్నారు. ఆ సమయంలో కూడా తన కుమార్తె ఎటువంటి బాధ ఉన్నట్టు తన దృష్టికి తేలేదు అన్నారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో తనకు తన కూతురు బాధ పడుతుతున్నట్లు పాఠశాల నుంచి సమాచారం వచ్చిం దన్నారు. రెండు గంటల పాటు తనను కూతుర్ని చూడనివ్వలేదని ఆరోపించారు. తన కూతురి మరణంపై తనకు అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ విషయమై రెండో పట్టణ సీఐ హైమారావు వివరణ అడుగగా మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రథమ స్థానం


కుమారినందను అభినందిస్తున్న ఇన్చార్జి వీసీ ఆచార్య కె.గంగాధర్‌రావు

పెదకాకాని, సెప్టెంబరు 17: ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14, 15 తేదీల్లో అమలాపురంలో జరిగిన 11వ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న పరుచూరు కుమారి నందకు మహిళల సీనియర్ కేటగిరిలోని 76 కేజీల విభాగంలో మొదటి బహుమతి, అలాగే బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ లో మొదటి బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా మంగళవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఇన్చార్జి వీసీ ఆచార్య కె.గంగాధరరావు ఆమెకు అభినందనలు తెలియజేశారు. గంగాధర్‌రావు మాట్లాడుతూ కుమారి నంద భవిష్యత్తులో జరగబోయే నేషనల్ ఈవెంట్‌లో కూడా ఇలాగే రాణించి మరిన్ని పతకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆమెకి శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ పి.వెంకటరమణ, డాక్టర్ సురేష్ చెన్నం, డాక్టర్ పి .శివరాం, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ ఎన్.రాధిక, ఎస్ చంద్రశేఖర్, చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ క్యాంపస్ డ్రైవ్

పెదకాకాని, సెప్టెంబరు 17: వర్సిటీలోని ఎంబీఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో మంగళవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు జరిగాయి. హైదరాబాద్ లోని ఏఐజీ (ఆసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలాజీ)లో అవుట్ పేషెంట్ కోఆర్డినేటర్, ఇన్ పేషెంట్ కోఆర్డినేటర్ పోస్టులకు నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 90 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 14మందికి ఆఫర్ లెటర్‌ను ఇచ్చారు. మరి కొంతమంది అభ్యర్థులకు హైదరాబాద్‌లో జరిగే ఇంటర్వ్యూలకు రావాలని సూచించారు. ఈ ఇంటర్వ్యూలకు ఏఐజీ హెచ్ఆర్ ప్రతినిధులు అనిల్, దివ్య పాల్గొన్నారు. విభాగాధిపతి డాక్టర్ బట్టు నాగరాజు అధ్యాపకులు డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ సాధిక్, డేవిడ్ రాజు, సీహెచ్. ప్రసాద్ ఇంటర్వ్యూలను పర్యవేక్షించారు.

2 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల

మాచర్ల రూరల్, సెప్టెంబరు 17: నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ 2 క్రస్ట్‌గేట్ల ద్వారా మంగళవారం అధికారులు నీటిని విడుదల చేశారు. 2 గేట్లను 8 అడుగుల మేర ఎత్తి 24,884 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. కాగా నాగార్జున సాగర్ జలాశయం నీటిమట్టం 589.90 అడుగులు ఉంది. ఇది 311.74 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10,120 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 4613 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,420 క్యూసెక్కులు, 2 క్రస్ట్‌గేట్ల ద్వారా 24,884 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, ఎల్ఎల్‌సీ ద్వారా 600 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 70,437 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 70,437 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

1.0208 ఎంయూల విద్యుదుత్పత్తి

రెంటచింతల, సెప్టెంబరు 17: నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ ప్రాజెక్టులో సోమవారం అర్ధరాత్రి 12 గంటల వరకు రెండు యూనిట్ల ద్వారా 52,549 ఎంయూల విద్యుత్‌ను ఉత్పత్తి చేసినట్లు ఎస్ఈ కె.వెంకట రమణ చెప్పారు. ప్రాజెక్టుకు చెందిన 2 గేట్లను 3 మీటర్లు, 1 రేడియల్ క్రస్ట్ గేట్‌ను 2.5 మీటర్ల మేర ఎత్తి 44,180 క్యూసెక్కులు, టేల్ రేస్ ఛానల్ ద్వారా 8,369 మొత్తంగా 52,549 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నామన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 75.50 మీటర్లమేర నీరుండగా ఈ నీరు 7.0810 టీఎంసీలకు సమానమన్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, సెప్టెంబరు 17: ప్రాజెక్టులో మంగళవారం 42.16 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 51,019 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుందన్నారు. ప్రాజెక్టు వద్ద 51,019 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతుందని, దీనిలో 16వేల క్యూసెక్కుల నీరు పవర్ జనరేషన్ ద్వారా దిగువకు విడుదల అవుతున్నట్టు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.45 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	121, 129,140
చికెన్ విత్ స్కిన్	228.00
చికెన్ స్కిన్ లెస్	238.00

43,418 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 47,720 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 43,418 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 20,492 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8000	17000
నెంబరు. 5	11000	15000
273	10000	14200
341	8700	16000
4884	14000	16000
సూపర్ 10	14000	16000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	18600
బ్యాడిగి	8000	15000
దేవనూరు డీలక్స్	9500	15200
తెల్లకాయలు	5000	11000

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఏసీ కామన్ వెరైటీ		
334	9000	15500
నెంబరు. 5	10500	15000
273	--	--
341	10000	17000
4884	10000	17000
సూపర్ 10	--	--
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	18500
బ్యాడిగి	10000	14200
దేవనూరు డీలక్స్	15500	15500
తెల్లకాయలు	6000	10500

పల్నాడు వార్తలు

మాచర్ల గురజాల సత్తెనపల్లి పెదకూరపాడు

ప్రభుత్వ వైద్యశాల నర్సులు విధుల బహిష్కరణ


సూపరింటెండెంట్ ఉదయభానుకు వినతిపత్రం అందిస్తున్న నర్సులు

మాచర్లటౌన్, సెప్టెంబరు 17: రాష్ట్ర ప్రభుత్వం జీవో నం.115ను రద్దు చేయాలని కోరుతూ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నర్సులు మంగళవారం రెండు గంటలపాటు తమ విధులను బహిష్కరించి వైద్యశాల ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నంబరు 115 వలన తమను పర్మినెంట్ చేయడం లేదని, నూతన సిబ్బందిని విధుల్లోకి తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సాధారణ విధులతోపాటు అత్యవసర విధులనూ బహిష్కరిమన్నారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఉదయభానుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో అన్నమేరి, కామేశ్వరి, శివరజని, బి సౌజన్య, శకుంతల, షెహనాజ్, శ్రీలత, రజిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

పెన్షనర్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణారావు


సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణారావు

మాచర్లటౌన్, సెప్టెంబరు 17: ప్రభుత్వం చొరవ చూపి పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని పెన్షనర్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గాదె రామకృష్ణారావు కోరారు. మంగళవారం పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కార్యదర్శి నాగేశ్వరరావు, ఈశ్వరయ్య, సుబ్బారావు, నరసయ్య, పాపిరెడ్డి, చెన్నకేశవులు, అంజయ్య, రామరాజు, జాన్ సాహెబ్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

చేతబడి చేస్తోందంటూ వృద్ధురాలిపై దాడి


ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బుచ్చమ్మ

మాచర్ల రూరల్, సెప్టెంబరు 17: చేతబడి చేస్తోందంటూ వృద్ధురాలిపై ఓ వ్యక్తి దాడిచేసిన సంఘటన మండలంలోని తాళ్లపల్లిలో జరిగింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన యండ్ర బుచ్చమ్మ అనే వృద్ధురాలు ప్రభుత్వం అందించే పెన్షన్‌తో ఒంటరిగా జీవనం సాగిస్తోంది. సోమవారం రాత్రి 8 గంటల సమయంలో తన ఇంటి ముందు కూర్చొని ఉండగా గ్రామానికి చెందిన కాంచాని యల్లయ్య అక్కడకు వచ్చి నా కుమారుడికి చేతబడి చేస్తావా అంటూ ఆమె గొంతు పట్టుకొని కిందకు తోసేశాడు. అనంతరం రోకలిబండతో దాడిచేశాడు. స్థానికులు రావడంతో యల్లయ్య అక్కడి నుంచి పరారయ్యాడు. గాయాలపాలైన బుచ్చమ్మను గ్రామస్తులు ఆటోలో మాచర్లలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు చికిత్సనందిస్తున్నారు. విజయపురిసౌత్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గులాబీ రంగు పురుగుతో తగ్గుతున్న పత్తి విస్తీర్ణం

మాచవరం, సెప్టెంబరు 17: పత్తి పంటలో గులాబీ రంగు, రసం పీల్చు పురుగుల వల్ల పంట విస్తీర్ణం తగ్గిపోతుందనీ, పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు, జెల్ టెక్నాలజీ, రోప్ టెక్నాలజీని వాడుకోవాలని జిల్లా శిక్షణా కో-ఆర్డినేటర్ శివకుమారి సూచించారు. మంగళవారం మాచవరం మండల పరిషత్ కార్యాలయంలో పిడుగురాళ్ల సబ్ డివిజన్ రైతు సేవా కేంద్రం సిబ్బంది నైపుణ్య పెంపుదలపై శిక్షణ నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం నరసరావుపేట, పిడుగురాళ్ల ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జంగమేశ్వరపురం శాస్త్రవేత్త సైదా నాయక్, ఏవో రామమ్మ, పాపకుమారి, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

అమరావతి, సెప్టెంబరు 17: మాగులూరి ఫౌండేషన్, కాటూరి మెడికల్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని అత్తలూరులో ఉచిత వైద్యశిబిరం జరిగింది. 370మంది రోగులకు వైద్యసేవలందించారు. కార్యక్రమంలో కాటూరి మెడికల్ కళాశాల వైద్యులు, మాగులూరి ఫౌండేషన్ ప్రతినిధులు మాగులూరి కృష్ణారావు, కె కిరణ్, కె ప్రసాద్, కె పద్మలత బి దాసయ్య తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులను ఆదుకోవాలి

పెదకూరపాడు: ఇటీవల కురిసిన భారీవర్షాలు, వరదలవల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. పెదకూరపాడులోని తహసీల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ తహసీల్దార్ లీలాకృష్ణకు రైతులు మంగళవారం వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు సుభానీ, మలినేని బసవయ్య, చిర్రా సాంబిరెడ్డి, కడియాల శ్రీనివాసరావు, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

మోదీ వ్యక్తి కాదు బలమైన శక్తి

● ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి


మాచర్ల: మోదీ జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

దుర్గి, సెప్టెంబరు 17: ప్రధాని నరేంద్రమోదీ అంటే వ్యక్తి కాదు బలమైన శక్తి అని, దేశాన్ని ప్రపంచ పటంలో నాలుగో స్థానంలో ఉంచిన మహోన్నతమైన వ్యక్తి అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మోదీ 74వ జన్మదిన వేడుకలను మంగళవారం దుర్గి గ్రంథాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఈ వేడుకలో పాల్గొని భారీ కేక్ కట్‌చేసి మాట్లాడారు. ప్రతియేటా రైతుల ఖాతాలో రూ. 6 వేలు జమచేస్తూ రైతుల పట్ల అభిమానం చాటుకున్నారన్నారు. సాధారణ వ్యక్తిగా రాజకీయాల్లోకి వచ్చి వరుసగా మూడుసార్లు ప్రధాని అయిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. మోదీ స్ఫూర్తితో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన పేదల పక్షాన నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సభ్యుడు జక్కా సీతారామయ్య, మండల అధ్యక్షుడు వెలిదండి శ్రీనివాసరావు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పులి హరి, మండల అధ్యక్షుడు తోటకూర శ్రీనివాసరావు, రుద్రాల రవి, ఎంపీపీ యేచూరి సునీతా సాయిశంకర్, కటకం రామారావు, సూరె వెంకటేశ్వర్లు, ఆకుల చిన చెన్నయ్య, పగడాల చెన్నకేశవరావు, జక్కా రమేష్, ఉన్నం మహేష్, లింగా రమేష్, కూటమి నేతలు పాల్గొన్నారు.

● మాచర్లటౌన్: ప్రధాని నరేంద్రమోదీ పాలనలో దేశం ఎంతో పురోగతి సాధించిందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పట్టణంలోని మంగళవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతికుమార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రధాని మోదీ జన్మదిన వేడుకల్లో ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 370 ఆర్టికల్ రద్దుతో నేడు కశ్మీర్‌లో ప్రశాంతత నెలకొందన్నారు. ప్రతి ఏటా దేశ జీడీపీ ఏడు శాతం పైగా సాధించడం మోదీ పాలనకే సాధ్యమైందన్నారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలతో దేశంలోని బడుగు, బలహీనవర్గాలు ఆర్థికాభివృద్ధి సాధించాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కూనిశెట్టి వెంకటేశ్వర్లు, కోఆప్షన్ కన్వీనర్ బొగ్గవరపు మస్తాన్‌రావు, నియోజకవర్గ కోకన్వీనర్ పోకూరి కాశీపతి, పట్టణ ప్రధానకార్యదర్శి యేచూరి సురేష్, మండల అధ్యక్షుడు సన్నాయిల బ్రహ్మం, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి బత్తుల రాంబాబు, యువమోర్చా పట్టణ అధ్యక్షుడు మారం వంశీకృష్ణ, ఓబీసీ నాయకులు ఉప్పుతోళ్ల వెంకటేశ్వర్లు, జవిశెట్ట బ్రహ్మయ్య, ఆర్‌ఎస్ఎస్ నాయకులు కానకంటి కోటేశ్వరరావు, శ్రీను, అన్నవరపు ఏడుకొండలు, బొడ్డుపల్లి ఈశ్వరయ్య, యువమోర్చా నాయకులు గోపవరపు చెన్నకేశవ, మొగులూరి ప్రసన్నకుమార్, జట్టిపల్లి గణేష్, కూరపాటి శ్రీనివాసరాజు, రమావత్ రామారావు నాయక్, శివ నాగరాజు, శ్రీనివాసు, టీడీపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.

● అమరావతి: ప్రధాని నరేంద్రమోది 74వ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గొప్పనాయకుడు మోదీ అని పల్నాడు జిల్లా బీజేపీ కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు అన్నారు. మోదీ పేరుమీద అమరేశ్వరాలయంలో పూజలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మద్ది ధాత్రినారాయణ, టి.వెంగళరెడ్డి, జి.వెంకటరమణ, ఎన్ హనుమంతరావు, ఎన్ రాంబాబు, వీ నాగమల్లేశ్వరరావు, అంజయ్య, అమరయ్య, ఎం వెంకటేశ్వరరావు, ప్రవీణ్, జయకుమార్, విజయ్, రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకే ప్రాధాన్యం

- కమిషనర్ శ్రీధర్


పిడుగురాళ్లలో స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ శ్రీధర్, పలువురు అధికారులు

పిడుగురాళ్ల, సెప్టెంబరు 17: పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో పరిశుభ్రతకే ప్రాధాన్యతనిస్తూ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు కమిషనర్ పర్వతనేని శ్రీధర్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని బ్రహ్మంగారి గుడి, జానపాడు రోడ్డు, బుల్లెబ్బాయి పాయింట్, జడ్పీ హైస్కూల్ వెనుక, కేఎన్ఆర్ కాలేజి లైన్, గాంధీనగర్ గేటు వైపు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆయా ప్రాంతాలలో పారిశుధ్య కార్మికులచే స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని కేటాయించి అక్టోబరు 1వ తేదీ వరకు పట్టణంలోని 33 వార్డుల పరిధిలో కాల్వల శుభ్రత, చెట్లు తొలగింపు, బ్లీచింగ్ చల్లటం వంటి కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు.

● దాచేపల్లి: దేశం పరిశుభ్రంగా, క్రమశిక్షణగా ఉంటే అభివృద్ధి పథంలో పయనిస్తుందని దాచేపల్లి తహసీల్దార్ కుటుంబరావు తెలిపారు. మంగళవారం దాచేపల్లిలో ప్రధాని నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని స్వచ్ఛత హీ సేవ ర్యాలీని నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబరు 1వ తేదీ వరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. పక్షోత్సవాల్లో భాగంగా దాచేపల్లి నగర పంచాయతీలో తహసీల్దార్ కుటుంబరావు, సీఐ గుత్తి వెంకట్రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ, దాచేపల్లి ఎంపీపీ కందుల జాన్, మున్సిపల్ కమిషనర్ అప్పారావు, టీడీపీ నేతలు తంగెళ్ల శ్రీనివాసరావు, బెల్లంకొండ భద్రి, పగడాల భాస్కరరావు, సొసైటీ నారాయణ, పంచాయతీ కార్యదర్శి నాగెండ్ల రత్నం తదితరులు పాల్గొన్నారు.

● మాచర్ల రూరల్: మండలంలోని పశువేములలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంగళవారం స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రా చిన రంగయ్య, ఉప సర్పంచ్ కిన్నెర దేవదానం, పంచాయతీ కార్యదర్శి బాబులాల్‌నాయక్, హెచ్ఎం బూసాని ఆసయ్య, గ్రామ పెద్దలు పోచిమళ్ల బాబు, నర్సింగ్ ఫకీరయ్య, కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ దోసపాటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

● మాచర్ల రూరల్: మండలంలోని తాళ్లపల్లిలో మంగళవారం సంఘ మిత్ర రీసెర్చ్ ట్రైనింగ్, కన్సల్టెన్సీ సర్వీసెస్ ఆధ్వర్యాన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. పారిశుధ్య సిబ్బంది సైడు కాలువల్లో పూడికతీత పనులు నిర్వహించారు. సర్పంచ్ పసుపులేటి బ్రహ్మనాయుడు పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో సంఘమిత్ర రీసెర్చ్ ట్రైనింగ్ మేనేజర్ ఎం కోటేశ్వరరావు, సచివాలయం సెక్రటరీ వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

తల్లిపేరుతో మొక్కలు నాటుదాం..

రెంటచింతల: స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తల్లి పేరుతో మొక్కలు నాటడానికి కృషి చేయాలని ఈవో పీఆర్డీ జి.కోటేశ్వరరావు కోరారు. మంగళవారం రెంటచింతలలో గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు, వివిధ శాఖల అధికారులతో కలిసి పురవీధుల్లో ప్రదర్శన, మానవ హారం నిర్వహించి ఈ పథకం ప్రాధాన్యతను వివరించారు. వచ్చే నెల 2 వరకు ఈ కార్యక్రమం ఉంటుందని పేర్కొంటూ విద్యుత్, నీటిని ఆదా చేయడం, ప్లాస్టిక్ నిరోధం, తాగునీటి క్లోరినేషన్, ఆరోగ్యకరమైన జీవితం తదితర అంశాలపై గ్రామీణులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన్, ఉపాధి హామీ ఏపీవో జయచంద్ర, జగదీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలపై అవగాహన సదస్సు

కారంపూడి: కారంపూడిలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మండల పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం టీడీపీ నేతలు, విద్యార్థులతో కలిసి స్వచ్ఛతా హీ సేవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఉన్నం లక్ష్మీనారాయణ, చప్పిడి రాము, మస్తాన్ జానీ, బాలునాయక్, బత్తుల హరి, కటికల బాలకృష్ణ, విప్పర్ల ఆంజనేయులు, ఒప్పిచర్ల సర్పంచ్ పుష్పావతి, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, మండల కోఆర్డినేటర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

● మాచవరం: రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నిర్వహించ తల పెట్టిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆధ్వర్యంలో మానవహారం, ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాదు, టీడీపీ నాయకులు యడ్లపల్లి రామారావు, పుసులూరి రామయ్య, స్థానిక సర్పంచి రాగిడి నరేష్, చిట్టిప్రోలు నరసింహారావు, దారం లక్ష్మీరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు షేక్ మహమ్మద్ జానీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సురేష్, పీఆర్ ఏఈ వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీ సెక్రటరీలు, ప్రభుత్వశాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తొలుత అన్ని గ్రామాల గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో మానవహారాలు నిర్వహించారు.


● నకరికల్లు: మొక్కలు పెంచటం ద్వారా గాలిలో ఆక్సిజన్ శాతం పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని డ్వామా పీడీ జి.జోసెఫ్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఆయన ఎంపీడీవో బి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ కె.లక్ష్మి మొక్కలు నాటారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

● ముప్పాళ్ళ: పర్యావరణాన్ని కాపాడటం వల్ల భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందని ఎంపీడీవో పుట్టారెడ్డి అన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మండల పరిషత్ కార్యాలయం నుంచి చాగంటివారిపాలెం సచివాలయం వరకు ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సచివాలయం వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ రూపవతి, ఏపీవో ఏడుకొండలు, ఏపీఎం బాలస్వామి, మండల పరిషత్, చాగంటివారిపాలెం సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● రాజుపాలెం: మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం నుంచి అక్టోబరు 2వరకు ప్రభుత్వం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహిస్తుందని ఎంపీడీవో రామకృష్ణప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో మల్లికార్జునశర్మ, ఏఈలు నరసింహరావు, భావన, సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

వినాయక నిమజ్జనంలో హైడ్రామా

● తీవ్ర ఉద్రిక్త నడుమ కుంకులగుంటలో రెండు వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలింపు


కుంకలగుంటలో వినాయక నిమజ్జనం సందర్భంగా పికెట్‌లో పోలీసులు

నకరికల్లు, సెప్టెంబరు 17: నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామంలో మంగళవారం రెండు వినాయక విగ్రహాల నిమజ్జనం తరలింపు మధ్య హైడ్రామా నడిచింది. విగ్రహాల తరలింపుపై పోలీసులు, నిర్వాహకుల మధ్య వాగ్వాదం జరిగి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామం అంతా పోలీసుబలగాలతో నిండిపోయింది. ప్రధానరహదారుల్లో బారికేడ్లు ఏర్పాటుచేసి ప్రధాన కూడళ్లలో ఇనుపకంచెను ఏర్పాటుచేశారు. ఆదివారం ఒక సామాజికవర్గానికి చెందిన యువకుడిపై మరొక సామాజికవర్గం దాడిచేసింది. దాడిచేసిన సామాజికవర్గానికి చెందిన వినాయకవిగ్రహ తరలింపును బాధిత యువకుడి సామాజికవర్గం అడ్డుకుంది. దీంతో ఆదివారం రాత్రి వినాయకనిమజ్జన తరలింపు ఆగిపోయింది. సోమవారం తెల్లవారిన తరువాత ఇరువర్గాలకు పోలీసులు నచ్చచెప్పారు. ఇరు విగ్రహాల కమిటీ నాయకులతో పోలీసులు చర్చించి ఆయా విగ్రహాల నిజ్జనానికి అనుమతించారు. దీంతో పోలీసు అధికారులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

విశ్వబ్రాహ్మణులు ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలి

ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్, సెప్టెంబరు 17: విశ్వబ్రాహ్మణులు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని విశ్వ బ్రాహ్మణ కల్యాణ మండపంలో నిర్వహించిన విశ్వకర్మ మహా యజ్ఞోత్సవం పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంభోజు వేణు, టీడీపీ విశ్వబ్రాహ్మణ సాధికారిక సమితి నియోజకవర్గ కన్వీనర్ తేనేపల్లి శ్రీనివాసచారి, పోకూరి కాశీపతి తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

పిడుగురాళ్ల, సెప్టెంబరు 17: పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం సుతారు నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు సాయినిఖిల్ విశ్వకర్మ పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మల్లెం నాసరయ్యాచారి, వెంకటాచారి, లక్ష్మణాచారి, సైదాచారి, ఆంజనేయచారి, పీజీఎన్ ధన్, గోపాలకృష్ణ, అమరలింగం, శివరామప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సుమారు 5 వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిఖిల్, సంఘ పెద్దలు ప్రారంభించారు.

ఎర్రబాలెం మేజరుకు గండి పూడ్చివేత

బెల్లంకొండ, సెప్టెంబరు 17: బెల్లంకొండ మండలంలోని నాగిరెడ్డిపాలెం సమీపంలో గల ప్రాథమిక పాఠశాల వద్ద ఎర్రబాలెం మేజరుకు గండిపడిన విషయం పాఠకులకు విదితమే. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి ఎర్రబాలెం మేజరు గండిని త్వరితగతిన పూడ్చివేయాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశాలు జారీచేశారు. నరసరావుపేట పార్లమెంట్ బీసీ ప్రధానకార్యదర్శి తమ్మిశెట్టి సత్యనారాయణ రెండు రోజుల నుంచి ఎర్రబాలెం మేజరులో గండిని పూడ్చేపనిలో నిమగ్నమయ్యారు. క్రోసూరు జేఈ ఇబ్రహీం, అచ్చంపేట ఏఈ భాస్కర్ బాబు, నాగిరెడ్డిపాలెం టీడీపీ నాయకుడు వెన్నా సీతారామిరెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పీఎస్‌కే మస్తాన్‌షరీఫ్ అందరి సహాయ సహకారాలతో గండిని పూడ్చినందుకు రైతులు హర్షంవ్యక్తం చేశారు.

డయల్ యువర్ ఎమ్మెల్యే సమస్యలు పరిష్కరించిన ఎమ్మెల్యే ప్రవీణ్

క్రోసూరు, సెప్టెంబరు 17: పెదకూరపాడు నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన డయల్ యువర్ ఎమ్మెల్యే ద్వారా అందిన ఫిర్యాదులను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ స్పందించి వెంటనే పరిష్కరించారు. మండలంలోని విప్పర్ల చెక్ డ్యామ్‌కు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గండి పడగా స్థానిక టీడీపీ నాయకులు, అధికారుల సహాయంతో యుద్ధప్రాతిపదికన దానిని పూడ్చివేశారు. దొడ్లేరు చెరువు పొంగుతుండటంతో భారీవర్షాల సమయంలో చెరువు కట్టకు గండిపెట్టి నీటిని మళ్ళించిన నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రవీణ్ చొరవతో యుద్ధప్రాతిపదికన చెరువు గండిని పూడ్చివేసి సమస్యను పరిష్కరించారు. అనంతవరంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేసి లోవోల్టేజీ సమస్యను పరిష్కరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంతకాలం వెలగకుండా ఉన్న వీధి లైట్లను ఏర్పాటుచేసి స్థానికుల నుంచి అందిన ఫిర్యాదులను పరిష్కరించారు. వివిధ గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరిచారు. డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కారం అయినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న చైర్మన్ నరసింహారావు

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

● మున్సిపల్ చైర్మన్ నరసింహారావు

మాచర్లటౌన్, సెప్టెంబరు 17: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు కోరారు. మంగళవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రత్యేక పారిశుధ్య పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ అధికారుల, సిబ్బందితో కలిసి పట్టణంలో ర్యాలీ జరిపారు. బస్టాండ్ సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ నరసింహారావు మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవలో భాగంగా మంగళవారం నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ప్రతిఒక్కరూ వారానికి రెండు గంటలపాటు శ్రమదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు, మెప్మా అధికారి సుబ్బారావు, వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఈ క్రాపు నమోదు చేయించుకోవాలి


బయ్యవరం రైతు సేవా కేంద్రంలో ఈ క్రాపు నమోదును పరిశీలిస్తున్న ఏడీఏ హనుమంతరావు

క్రోసూరు, సెప్టెంబరు 17: రైతులు తమ పంటకు ఈ క్రాపు నమోదు చేయించుకుంటేనే ప్రభుత్వ ప్రయోజనాలు లభిస్తాయని క్రోసూరు ఏడీఏ వీ హనుమంతరావు అన్నారు. మంగళవారం బయ్యవరం రైతు సేవా కేంద్రంలో ఈ క్రాపు, ఈకేవైసీ నమోదును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ క్రాపు, ఈకేవైసీ పూర్తి చేయటానికి ఈనెల 23వ తేదీ వరకు గడువును పెంచినట్లు తెలిపారు. క్రోసూరు సబ్ డివిజన్ పరిధిలోని అచ్చంపేట, క్రోసూరు, అమరావతి, రాజుపాలెం మండలాల రైతాంగం వెంటనే తమ పంటలను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఆయనతో పాటు మండల ఏవో వీ వేణుగోపాల్, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

రూ.1.43లక్షలు పలికిన గణేష్ లడ్డు

దుర్గి, సెప్టెంబరు 17: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా దుర్గిలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహాన్ని మంగళవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి నివేదించిన లడ్డు ప్రసాదాన్ని వేలంపాట నిర్వహించగా రూ.1.44లక్షలకు గ్రామానికి చెందిన కటకం వెంకటేశ్వర్లు సొంతం చేసుకున్నారు. అనంతరం వినాయకుని విగ్రహాన్ని పురవీధుల్లో బాణాసంచాలు, మేళతాళాలు మధ్య ఊరేగించి కుడికాలువలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కటకం శ్రీనివాసరావు, పగడాల చెన్నకేశవ, కటకం లచ్చయ్య, కటకం సీతయ్య, గండె మురళి, కటకం హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మార్పులు


సాధారణ టేబుల్ వద్ద విధులు నిర్వహిస్తున్న సబ్‌రిజిస్ట్రార్ ప్రశాంతి

మాచర్లటౌన్, సెప్టెంబరు 17: క్రయ, విక్రయదారులకు మర్యాదపూర్వక సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణలు చేపట్టడంతో పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కీలక మార్పులు జరిగాయి. ఇప్పటిదాకా సబ్‌రిజిస్ట్రార్ కూర్చునేందుకు ప్రత్యేక తరహాలో ఎత్తయిన పోడియం, ప్రత్యేక కుర్చీ, రెయిలింగ్, ఎర్రటి వస్త్రం వంటివి ఉండేవి. ప్రభుత్వ ఆదేశాలతో వాటిని తొలగించి టేబుల్, కుర్చీ వేశారు. మంగళవారం సబ్ రిజిస్ట్రార్ పల్లపు ప్రశాంతి సాధారణ టేబుల్ వద్ద కూర్చొని విధులు నిర్వహించారు. క్రయ, విక్రయదారులు సబ్ రిజిస్ట్రార్ ఎదుట కుర్చీల్లో కూర్చొని తమ పనులు చేయించుకున్నారు.

పోడియం తొలగింపు...

పిడుగురాళ్ల, సెప్టెంబరు 17: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎత్తుగా ఉండే పోడియంను తొలగించాలని ఆదేశాల మేరకు పిడుగురాళ్ల, గురజాల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సబ్ రిజిస్ట్రార్‌లు కూర్చొనే పోడియం ఎత్తును తొలగించారు. మిగిలిన కార్యాలయాల్లో మాదిరిగానే సబ్ రిజిస్ట్రార్‌లు కూర్చొనేలా పోడియంను తొలగించారు. పిడుగురాళ్ల, గురజాల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పోడియంను తొలగించారు.

23వరకు ఈ క్రాపు బుకింగ్‌కు గడువు

నకరికల్లు, సెప్టెంబరు 17: ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగుచేసిన పంట నమోదుకు గడువును ఈ నెల 23వ తేదీ వరకు పొడిగించినట్లు ఈవో కె.దేవదాసు మంగళవారం తెలిపారు. మొదట ఈ క్రాపు బుకింగ్‌కు 15వ తేదీ వరకే గడువును ప్రభుత్వం విధించింది. మరో వారానికి గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఏవో తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులు ఈకేవైసీ పూర్తి చేయించుకోవాలని సూచించారు.

డీఎస్పీగా హనుమంతరావు బాధ్యతల స్వీకరణ

సత్తెనపల్లి, సెప్టెంబరు 17: సత్తెనపల్లి డీఎస్పీగా ఎం.హనుమంతరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన సత్తెనపల్లి పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా కూడా పనిచేశారు. ఇటీవల బదిలీపై ఇక్కడకు వచ్చారు.

వావిలాలకు ఘన నివాళి

సత్తెనపల్లి, సెప్టెంబరు 17: వావిలాల జయంతి సందర్భంగా వావిలాల ఘాట్‌లోని ఆయన విగ్రహానికి జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారిలో నాదెండ్ల నాగేశ్వరరావు, రంగిశెట్టి సుమన్, బత్తుల కేశవ, చిలకాపూర్ణ, సిసింద్రి తదితరులు ఉన్నారు. వావిలాల మనువడు మన్నవ చోడేకర్, వావిలాలసంస్థ చైర్మన్ వావిలాల లీలామల్లేశ్వరి, అధ్యక్షులు వావిలాల సత్యం, కార్యదర్శి వావిలాల రమాదేవి కూడా వావిలాల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

● రాజుపాలెం: రాజుపాలెంలోని జనసేన పార్టీ మండల కార్యాలయంలో వావిలాల గోపాలకృష్ణయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు తోట నరసయ్య, తదితరులు వావిలాల గోపాలకృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బత్తుల హనుమంతరావు, చిట్టెంశెట్టి గోపి, తోట హనుమంతరావు, రామ్, అంజి, కె.అంజి, అనిల్‌కుమార్‌శర్మ ఉన్నారు.

పల్నాడు వార్తలు



క్రీడల్లో ప్రతిభ చూపిన బాలికలతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

జాతీయస్థాయి పోటీలకు ఇద్దరు బాలికల ఎంపిక

శావల్యాపురం, సెప్టెంబరు 17: రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలలో శావల్యాపురం జడ్పీ పాఠశాలకు చెందిన ఇద్దరు బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం బొడ్డపాటి విజయలక్ష్మి తెలిపారు. స్థానిక జడ్పీ పాఠశాల్లో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన బాలికలు, రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించిన బాలికలకు అభినందన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. హెచ్ఎం మాట్లాడుతూ ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా అన్నవరంలో జరిగిన తొమ్మిదో రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో సబ్ జూనియర్స్ బాలికల విభాగంలో పాఠశాలకు చెందిన ముట్లూరి లూధియా, బండారు దేవమణి, వేముల దివ్య, రత్నకీర్తన, బండారు రవళి, ఉప్పు లలిత, చల్లా శ్రీహర్షితలు ప్రతిభను కనబరచి ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టును ద్వితీయస్థానంలో నిలిపారన్నారు. వారిలో ముట్లూరి లూధియా, బండారు దేవమణి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 25 నుంచి 28వ తేదీవరకు హర్యానా రాష్ట్రంలో జరగనున్న జాతీయస్థాయి పోటీలలో బాలికలిద్దరూ పాల్గొంటారని తెలిపారు. బండారు దేవమణిని ఉత్తమ క్రీడాకారిణిగా గుర్తించి స్టార్ ఆఫ్ ఆంధ్ర అవార్డును ప్రదానం చేసినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించిన ఏడుగురు బాలికలను, వారికి మంచి శిక్షణనిచ్చిన పీడీ రాగుల రాధాకృష్ణమూర్తిని పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ పాటిబండ్ల శ్రావణ్‌కుమార్, హెచ్ఎం విజయలక్ష్మి, స్టాఫ్ సెక్రటరీ బీవీ నాగేశ్వరరావు, సీనియర్ ఉపాధ్యాయులు కుమ్మరి శ్రీనివాసరాజు, కవిత, రికార్డు అసిస్టెంట్ శ్రీకాంత్ తదితరులు అభినందించారు.

2019లో నిలిచిన గృహాల పెండింగ్ బిల్లుల చెల్లింపు



నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, టీడీపీ నాయకులు

వినుకొండ, సెప్టెంబరు 17: తెలుగుదేశం పార్టీ హయాంలో 2019 ముందు ఇళ్లు మంజూరై వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిల్లులు ఆగిపోయిన లబ్ధిదారులకు నూతన ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పెండింగ్ బిల్లులను చెల్లించింది. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సహకారంతో పట్టణంలోని 14వ వార్డుకు చెందిన ఆరే మాధవి ఇంటిని నిర్మించుకుని మంగళవారం గృహప్రవేశం చేశారు. గృహ ప్రవేశానికి గృహనిర్మాణ శాఖ ఏడీ శ్రీనివాసరావు, మాట్లాడుతూ త్వరలో నూతన ఇళ్లకు కూడా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ అయుబ్‌ఖాన్, రాష్ట్ర కార్యదర్శి షమీమ్, సౌదాగర్ జానీ బాషా, పీవీ సురేష్, అజీజ్, గంగినేని సుబ్బారావు, నాసరయ్య, బిర్ల ప్రసాద్‌పాల్గొన్నారు.

● నూజెండ్ల: ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం నూజెండ్లలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారుల గృహాలను మంగళవారం ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జెడ్డా సుబ్బులు, రామయ్య, సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, హౌసింగ్ ఏఈ డీ యలమంద, వర్క్ ఇన్‌స్పెక్టర్ ముక్కంటీశ్వరరావు, టీడీపీ నాయకులు గంగినేని బ్రహ్మయ్య, లగడపాటి సూరిబాబు, బచ్చు అంజిరెడ్డి, బేతపూడి చిరంజీవి, సోమేపల్లి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



విశ్వకర్మ యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

వినుకొండ టౌన్, సెప్టెంబరు 17: విశ్వబ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎస్‌పీ కాలనీ ఆవరణలో విశ్వకర్మ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని సుప్రభాత సేవ, పతాక ఆవిష్కరణ అనంతరం శ్రీభగవాన్ విరాట్ విశ్వకర్మ పూజ, అనంతరం భక్తులతో విశ్వకర్మ యజ్ఞం, శాంతి యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆది గురువు భగవాన్ విరాట్ విశ్వకర్మ సృష్టికి మూలం అని, పరమాత్మ విశ్వకర్మ ఐదు ముఖాలతో పది చేతులతో అవతరించారన్నారు. అనంతరం అన్న సంతర్పణ జరిగింది. కార్యక్రమంలో సేవాసమితి నాయకులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇర్లపాడులో చేపల హక్కుల కోసం వేలం

నాదెండ్ల, సెప్టెంబరు 17: మండలంలోని ఇర్లపాడు గ్రామ పంచాయతీకి చెందిన మైనర్ ఇరిగేషన్ చెరువులో చేపలు పట్టుకొనేందుకు హక్కులకోసం మంగళవారం వేలం నిర్వహించారు. రెండు సంవత్సరాల చేపలు పెంచుకునే హక్కుల కోసం నిర్వహించిన ఈ వేలంలో గ్రామానికి చెందిన పసల వెంకట సుబ్బారావు రూ.23.50లక్షలకు దక్కించుకున్నారు. కార్యక్రమాన్ని ఈవోపీఆర్‌డీ షేక్ జాకీర్‌హుస్సేన్, కార్యదర్శి మాధవి తదితరులు పర్యవేక్షించారు.

ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

బొందిలిపాలెం (శావల్యాపురం) సెప్టెంబరు 17: భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలను మండలంలోని బొందిలిపాలెంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బొందిలిపాలెంలోని ఎస్సీ కాలనీకి వెళ్ళిన మండల బీజేపీ ప్రోగ్రాం ఇన్‌చార్జి గట్టుపల్లి శ్రీనివాసరావు, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రావినూతల ఆదాంలు చిన్నారులతో కలసి ప్రధానమంత్రి పుట్టినరోజు కేకను కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో భారతదేశాన్ని అభివృద్ధిపథంలో తీర్చిదిద్దేందుకు మోడీ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.

విద్యార్థులందరికీ డీవార్మింగ్ మాత్రలు అందించాలి



విద్యార్థులకు డీవార్మింగ్ టాబ్లెట్‌లను అందజేస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

కలెక్టర్ అరుణ్‌బాబు

నరసరావుపేట రూరల్, సెప్టెంబరు 17: విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. జిల్లాలో మంగళవారం మున్సిపల్ బాయ్స్ హైస్కూలు నరసరావుపేటలో జరిగిన వార్మింగ్‌డే కార్యక్రమంను జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, శాసనసభ సభ్యులు డాక్టర్ అరవింద్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట తర్వాత అల్బెండజోల్ మాత్ర తీసుకోవాలని, 1 నుంచి 5 ఏళ్లలోపు ఉన్న వారికి సగం మాత్ర గ్లాసు నీటిలో కరిగించి తాగించాలని 6 నుంచి 19 ఏళ్లలోపు వారు ఒక్క మాత్రను తీసుకోవాలని సూచించారు. మాత్రలు అందని వారికి ఈ నెల 20వ తేదీన మళ్లీ పంపిణీ చేస్తారన్నారు. శాసనసభ సభ్యుడు డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ చిన్నారులు ఎక్కువగా మట్టిలో ఆడుకోవడం, చేతులు పరిశుభ్రం చేసుకోకపోవడంతో ఈ పురుగులు శరీరంలోకి ప్రవేశిస్తాయన్నారు. 50శాతానికి పైగా చిన్నారులు నులిపురుగుల బారినపడి రక్తహీనతకు, అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. బి.రవి మాట్లాడుతూ ఈ వ్యాధివలన కలిగే అనారోగ్యాలను తెలిపారు ముఖ్యంగా పిల్లలలో ఈ నులిపురుగుల వలన రక్తహీనత, నీరసం, ఆయాసం, ఎదుగుదల లోపించడం, మలమూత్ర విసర్జన ప్రదేశాల్లో దురద, చర్మంపై ఎర్రని దద్దులు, దురదరావడం, బరువు తగ్గడం, పోషకాహారలోపం, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, మలంలో రక్తం పడడం, జ్వరం, తలనొప్పి ఉండడం, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. నులి పురుగులు శరీరంలోకి ప్రవేశించకుండా భోజనానికి ముందు, ఆటలు ఆడిన తర్వాత, మలవిసర్జన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలి సూచించారు.

డీవార్మింగ్‌ను పరిశీలించిన రాష్ట్ర అధికారులు

చిలకలూరిపేట, సెప్టెంబరు 17: జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని మంగళవారం రాష్ట్ర అధికారులైన డాక్టర్ అర్జున్‌రావు, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ జనార్దన్ చిలకలూరిపేట మండలంలోని కావూరు ఆరోగ్య కేంద్రంలో పరిశీలించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ స్కూలు, పాఠశాలలను సందర్శించి అక్కడ కూడా కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించారు. 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్ర తీసుకోవడం ద్వారా శరీరంలోని అన్ని రకాల పురుగులను నిర్మూలించవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా డాక్టర్ బి గీతాంజలి పాల్గొన్నారు.

స్వచ్ఛత హీ సేవ పక్షోత్సవాలు ప్రారంభం

యడ్లపాడు, సెప్టెంబరు 17: పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడంతోపాటు పరిసరాల పరిశుభ్రతకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఈవోపీఆర్డీ వరూధిని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం స్వచత హీ సేవ పక్షోత్సవాల కార్యక్రమాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యడ్లపాడులో నిర్వహించిన స్వచ్చత హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న ఈవోపీఆర్డీ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించి 10ఏళ్ళు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు 15 రోజులపాటు ప్రతి గ్రామంలో స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, ప్రజా సహకారంతో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధాన కూడళ్ళు, ప్రజోపయోగ స్థలాలు, పంచాయతీ బవనాలు, అంగన్వాడీ కేంద్రాల్లో చెత్త, మురుగు తొలగించడం చేయాల్సి ఉందన్నారు. అలాగే కంపోస్టు షెడ్లలో తడి పొడి చెత్త వేరు చేయడం, వ్యర్థాలను సేంద్రియ ఎరువులుగా మార్చడం, ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేదించేలా గ్రామసభల్లో ప్రత్యేక తీర్మానాలు చేయడం, పర్యావరణ హితమైన గుడ్డ లేదా జూట్‌తో తయారుచేసిన సంచులు వినియోగించేలా అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అంతేగాకుండా స్వచ్చత ప్రాధాన్యంపై విద్యాలయాల్లో క్విజ్ పోటీలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. పీఆర్ విజ్ఞాన కేంద్రం సభ్యులు నూతలపాటి కాళిదాసు మాట్లాడుతూ పర్యావరణం కలుషితం కావడానికి ప్రధాన కారణమైన ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.హేమ, ఉపసర్పంచ్ జి.హరిబాబు, ఎంపీటీసీ అరుణ్, పంచాయతీ కార్యదర్శి శశికళ, ఏపీఎం జీవన్, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగునకు సహకరించాలి

● శావల్యాపురం ఎంపీడీవో సీతారామయ్య

శావల్యాపురం, సెప్టెంబరు 17: గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదలకు అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలంతా సహకరించాలని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య అన్నారు. స్వచ్చత-హి-సేవ-2024 కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శావల్యాపురంలో జడ్పీ పాఠశాల విద్యార్థులతో కలసి అధికారులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఈ నెల 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలను రూపొందించిందని, గ్రామస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించి గ్రామాలను పరిశుభ్రంగా ఉండేలా తీర్చిదిద్దాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించి పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం, చెత్తసేకరణ కేంద్రాలను సందర్శించి వసతులను పరిశీలించడం, ఇంటింటికీ చెత్తసేకరణ సజావుగా జరిగేలా చూడడం, క్లాప్‌మిత్రలతో సమావేశాలు నిర్వహించి వారి సమస్యలు తెలుసుకోవడం, క్లాప్‌మిత్రలకు మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటుచేయడం, గ్రామాల్లో రోడ్ల వెంబడి చెత్తను తొలగించడం వంటివి రోజుకో కార్యక్రమాన్ని నిర్వహించి వాటికి సంబంధించిన ఫొటోలు ప్రభుత్వం రూపొందించిన యాప్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఏసీ తహసీల్దార్ వేముల వెంకటనాగరాజు, ఈవోపీఆర్డీ సుగుణ, ఏపీవో రామారావు, పంచాయతీ కార్యదర్శులు చింతా శ్రీనివాసరావు, మహేంద్ర, యుగంధర్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



శావల్యాపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



యడ్లపాడులో జరిగిన స్వచ్చత హీ సేవ ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

రొంపిచర్లలో...

రొంపిచర్ల, సెప్టెంబరు 18: పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీడీవో మాధ్యూబాబు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో మంగళవారం స్వచ్చతాహీ సేవ ర్యాలీ కార్యక్రమాన్ని సర్పంచ్ జయమ్మతో కలసి ఆయన ప్రారంభించారు. జడ్పీ పాఠశాల నుంచి చెరువుకట్ట సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. గ్రామంలో చెత్తను పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని కోరారు. అన్ని గ్రామ పంచాయతీల్లో కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. రొంపిచర్లలో మానవహారం ఏర్పాటు చేశారు.

వినుకొండలో...

వినుకొండటౌన్, సెప్టెంబరు 17: పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్చతా హి సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మెప్మా సిబ్బంది, విద్యార్థులతో ఆటస్థలాన్ని చెత్తను సేకరించి శుభ్రం చేయించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి విద్యార్థులతో పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు దేవికతో పాటు, కళాశాల పిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో స్వచ్చతా హి సేవా 2024 కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ సుందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం రోజువారీ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మండలంలోని హసనాయునిపాలెం గ్రామంలో స్వచ్చతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి షేక్ జానీబాష పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్థులకు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచి కె.మంగమ్మ, మండల కో ఆర్డినేటర్ ప్రభాకర్, ఆషా వర్కర్ పద్మ, ఉపాధ్యాయని షాడిరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నూజెండ్లలో...

నూజెండ్ల, సెప్టెంబరు 14: ప్రతి గ్రామంలో అక్టోబరు 1వ తేదీ వరకు ప్రతిరోజు స్వచ్చత హీ సేవ కార్యక్రమాలు నిర్వహించాలని ఈవోపీఆర్‌డీ రవికుమార్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులకు, ప్రభుత్వ సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రభుత్వం సూచించిన విధంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. శ్రమదానంతో గ్రామాలు అభివృద్ధి చేయవచ్చని, తాగునీటి వనరులను సక్రమంగా వినియోగించుకోవాలని వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థులతో ప్రధాన కూడళ్లల్లో మానవహారంగా ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జెడ్డా సుబ్బులు రామయ్య, డీడబ్ల్యూఎస్ కన్సల్టెంట్ పల్నాడు జిల్లా కో-ఆర్డినేటర్ రమేష్, ఎంఈవో ఎస్.రవిచంద్ర, ఐటీసీ అసిస్ట్ ప్రతినిధులు శ్రీనివాసరావు, హనుమంతరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నాగరాజకుమారి, ఇన్నాసమ్మ, శివ నాగలక్ష్మి, కంచర్ల సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.



రొంపిచర్లలో స్వచ్చతాహి సేవ ర్యాలీలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు

పలు కాలేజీల్లో రక్తదాన శిబిరాలు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 17: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో గుంటూరు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో మంగళవారం రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 74వ జన్మదినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎస్ఎస్ఎన్, వాగ్దేవి, జేఎన్‌టీయూ కాలేజీలలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశామని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరై ప్రారంభించారు. 142 మంది విద్యార్థులు రక్తదానం చేసినట్లు చైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యుడు బత్తుల మురళి పర్యవేక్షించారు.


రేపటి నుంచి మండల స్థాయి జోనల్ ఆటల పోటీలు

నూజెండ్ల, సెప్టెంబరు 17: స్థానిక జడ్పీ పాఠశాలలో ఈ నెల 19, 20, 21 తేదీల్లో స్కూల్ గేమ్స్ నిర్వహించనున్నట్లు మండల స్పోర్ట్ కన్వీనర్ ఎన్ వెంకటరత్నం మంగళవారం తెలిపారు. పాఠశాలలో నిర్వహించే ఆటల పోటీలకు అవసరమైన సౌకర్యాలను పరిశీలించారు. అండర్-14, అండర్ -17 బాలర, బాలికల ఆటల పోటీల్లో ఏడు రకాల ఆటల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వీ శ్రీనివాసరావు, ఇన్‌చార్జ్ హెచ్ఎం వీ శ్రీనివాసరావు, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

నేడు కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 17: స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో 18న ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా జరుగుతుందని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. జన్‌ప్యాక్ కంపెనీలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. బీటెక్, డిగ్రీ 2022, 2023, 2024 సంవత్సరాలలో ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలన్నారు. అ దనపు సమాచారం కోసం కృష్ణవేణి డిగ్రీ కాలేజీ ప్లేస్‌మెంట్ సెల్, టీపీవో బాలకోటేశ్వరరావు, సెల్:9866929567, 9502728949 నంబర్లను సంప్రదించాలన్నారు.

యోగా పోటీల్లో తిరుమల విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ నారాయణ

నరసరావుపేట రూరల్, సెప్టెంబరు 17: యోగాసన స్పోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన పోటీలలో తిరుమల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానంలో గెలుపొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ నారాయణ తెలిపారు. ఈ నెల 15వ తేదీన శ్రీ కృష్ణ చైతన్య స్కూలులో జిల్లా స్థాయి యోగాపోటీలు నిర్వహించగా వివిధ కళాశాలల నుంచి సుమారుగా 200మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో తిరుమల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన పి.ఏసు మరియమ్మ, పి.కపిర్ ప్రథమ స్థానం, ఎం.వంశీకృష్ణ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా యోగా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

చిలకలూరిపేట బైపాస్ పనులు 95 శాతం పూర్తి

● నేషనల్ హైవేస్ పీడీ పార్వతీశం



మొక్కలు నాటుతున్న హైవేస్ పీడీ పార్వతీశం

నాదెండ్ల, సెప్టెంబరు 17: చిలకలూరిపేట బైపాస్ పనులు 95శాతం పూర్తయ్యాయని నేషనల్ హైవేస్ పీడీ పార్వతీశం అన్నారు. మండలంలోని గణపవరం గ్రామ సమీపంలో అప్పాపురం డొంక వద్ద స్వచ్చతా హీ సేవా కార్యక్రమం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని పార్వతీశం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16.50 కిలోమీటర్ల పొడవున నిర్మాణంలో ఉన్న బైపాస్ పక్కన ఆరువేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బైపాస్‌లో విద్యుదీకరణ కోసం సోలార్ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొక్కలు నాటడంతో పాటు సంరక్షణను సిబ్బంది పర్యవేక్షిస్తారని వివరించారు. బైపాస్ మధ్యలో పూల మొక్కలను పెంచనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో చిలకలూరిపేట బైపాస్ ప్రైవేట్ లిమిటెడ్ పీడీ మురళీమోహన్, టెక్నికల్ మేనేజర్ జగదీష్, టీమ్ లీడర్ సోమరాజు, బీఎస్‌సీపీఎల్‌కు చెందిన అబ్దుల్ ఖాదర్, శ్రీనివాసరావు, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకుంటున్న కనుమూరి లక్ష్మి

కనుమూరి లక్ష్మికి రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 17: రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డును నరసరావుపేటకు చెందిన టీడీపీ తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి కనుమూరి లక్ష్మి అందుకున్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మంగళవారం అభినందించారు. ఆర్వీఆర్ కాలేజీ అధ్యాపకురాలు కనుమూరి లక్ష్మి విజయవాడ వీఆర్ సిద్ధార్థ కళాశాలలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిభా పురస్కారం అందుకున్నారు.



నారాయణమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు

ప్రత్తిపాటికి పలువురి పరామర్శ

చిలకలూరిపేట, సెప్టెంబరు 17: స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి నారాయణమ్మ ఇటీవల కన్నుమూసిన సందర్భాన్ని పురస్కరించుకొని పలువురు ప్రముఖులు మంగళవారం చిలకలూరిపేటలోని ఆయన స్వగృహానికి వచ్చి పరామర్శించారు. నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాజీ శాసన మండల సభ్యుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, గుంటూరు ఎల్‌వీఆర్ క్లబ్ కార్యదర్శి యాగంటి దుర్గారావు, టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షుడు ధారునాయక్, చిలకలూరిపేట నియోజకవర్గ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.



నర్సుల ఆందోళనకు మద్దతు తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు

స్టాఫ్ నర్సులను క్రమబద్ధీకరించాలి

● పీడీఎం నాయకుల డిమాండ్

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 17: స్టాఫ్ నర్సులను క్రమబద్ధీకరించి, న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని పీడీఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నరసరావుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద నర్సులు నిర్వహిస్తున్న నర్సుల ఆందోళనకు ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా పీడీఎం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12వేల మంది కాంట్రాక్టు నర్సులు 15సంవత్సరాలు పనిచేస్తున్నారని అన్నారు. 14 సంవత్సరాలుగా ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని, కరోనా విపత్తులో ఫ్రంట్ వారియర్స్‌గా ఉంది స్టాఫ్ నర్సులే అన్నారు. 115 జీవో రద్దు చేసి, కాంట్రాక్టు నర్సులకు న్యాయం చేయలన్నారు. కార్యక్రమంలో పీడీఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు, సీఎల్‌సీ నాయకుడు శిఖినం చిన్న, బీసీ సంఘం నాయకడు శ్రీనివాసరావు, జీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

19న ఎన్‌సీసీ ఎంపికలు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 17: పాలడుగు నాగయ్య చౌదరి, కొత్త రఘురామయ్య కళాశాలలో ఎన్‌సీసీ ఎంపికలు 19న నిర్వహిస్తామని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డీ వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. ప్రథమ సంవత్సరం చదువుతున్న ఇంటర్, డిగ్రీ విద్యార్థులు విధిగా హాజరు కావాలన్నారు. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్‌గౌతమ్, నైబ్ సుబేదార్ రేఖారామ్, ఆర్మీకి సంబంధించిన పీఐ సిబ్బంది పాల్గొంటారన్నారు. ఈ సెలక్షన్‌లో శారీరకదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, వై రామకృష్ణ పాల్గొంటారన్నారు.

పారిశుధ్య నిర్వహణపై కళాజాత

నరసరావుపేట లీగల్, సెప్టెంబరు 17 రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాల మేరకు పట్టణంలోని పల్నాడు బస్టాండ్‌లో మంగళవారం కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం, తడి చెత్త పొడిచెత్త వినియోగం, ప్లాస్టిక్ నిషేదం స్వచ్ఛభారత్‌లోని విషయాలు మొక్కలు పెంపకం, శబ్ధ కాలుష్యం, వాయు కాలుష్యం తదితర విషయాలపై వీది నాటకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలు ఈ నెల 17 నుంచి అక్టోబరు 2వరకు గాంధీ జయంతి సందర్భంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కళాభారతి కళాభారతి కల్చరల్ విభాగ సభ్యులు శ్రీశైలం శివ, గుంటూరు కాలుష్యనియంత్రణ మండలి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రూ.2.30 లక్షలు పలికిన ఉప్పలపాడు గణేష్ లడ్డు



లడ్డును దక్కించుకున్న యన్నం రాధాకృష్ణారెడ్డి, ఏకదంత కమిటీ సభ్యులు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 17: మండలంలోని ఉప్పలపాడు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణేషుని లడ్డు రూ.2.30లక్షలు పలికింది. 53కేజీల లడ్డును వేలంలో యన్నం రాధాకృష్ణారెడ్డి మంగళవారం దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఏకదంత కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.